# భేదమైన విత్తనము

ప్రభువు చిత్తమైతే, మనకు దీని నుండి ఒక చిన్న విషయమునిచ్చుటకు, ఈ రాత్రి ఒక చిన్న పాఠ్యసందర్భం కొరకు లేదా చిన్న పఠనం కొరకు నేను దీనిని ఎన్నుకున్నాను, పరిశుద్ధ మత్తయి 13:24 నుండి 30 వరకు. మరియు పిదప, కేవలం కొద్ది క్షణములలో, 36 నుండి 40 వరకు కూడా నేను—నేను చదవగోరుచున్నాను. ఇప్పుడు పరిశుద్ధ మత్తయి, 13వ అధ్యాయము, మరియు పరిశుద్ధ మత్తయి 13వ అధ్యాయము 24వ వచనము నుండి ప్రారంభించుకుందాము. వాక్యము చదువుచుండగా జాగ్రత్తగా వినండి. నా మాటలు విఫలమౌతాయి, కానీ ఆయన మాటలు విఫలమవ్వవు.

> *ఆయన మరియొక ఉపమానమును వారితో చెప్పెను, ఏమనగా, పరలోక రాజ్యము తన పొలములో మంచి విత్తనము విత్తిన యొక మనుష్యుని పోలియున్నది:*
>
> *అయితే అతడు నిద్రించుచుండగా, అతని శత్రువు వచ్చి గోధుమల మధ్య గురుగులు విత్తి, వెళ్ళిపోయెను.*
>
> *అయితే మొలకలు పెరిగి, గింజపట్టినప్పుడు, గురుగులు కూడా అగపడెను.*
>
> *కావున ఇంటి యజమానుని దాసులు అతనియొద్దకు వచ్చి ఇట్లడిగిరి, అయ్యా, నీవు నీ పొలములో మంచి విత్తనము విత్తితివి గదా? అందులో గురుగులెక్కడనుండి వచ్చినవి?*
>
> *మరియు ఇది శత్రువు చేసినపని, అని అతడు వారితో చెప్పెను. మరియు ఆ దాసులు అతనిని ఇట్లు అడిగిరి, మేము వెళ్ళి...వాటిని పెరికి కూర్చుట నీకిష్టమా?*
>
> *అందుకతడు, వద్దు; గురుగులను పెరుకుచుండగా, వాటితో కూడా ఒకవేళ గోధుమలను పెల్లగింతురు.*
>
> *కోతకాలమువరకు రెంటినికలిసి యెదుగనియ్యుడి: కోతకాలమందు నేను కోతగాండ్రను పంపెదను, గురుగులను ముందుగా కూర్చి, వాటిని కాల్చివేయుటకు కట్టలు కట్టి: గోధుమలను నా కొట్టులో చేర్చిపెట్టుడని చెప్పెను.*

2 "గురుగులను మొదట కూర్చి, కట్టలు కట్టుడి," అనునది మీరు గమనించారా? ఇప్పుడు, గత రాత్రి నేను ప్రార్థనలో, క్యాటలీనా పర్వతాలపై కూర్చొనియున్నప్పుడు దీనిని చదువుచుండగా, ఒక వింతైన విషయము నాకు తట్టినది. మరియు పిదప నేను ఇట్లనుకున్నాను, "ఈ రాత్రి నేను మాట్లాడగోరుచున్నదానికి నేను ఉపయోగించగల ఒక పదమును నేను ఎక్కడనుండి సమకూర్చుకోగలను?"

3 మరియు నేను వెతుకగా *భేదము* అను పదమును నేను కనుగొన్నాను, కావున నేను నిఘంటువును తీసుకొని, *భేదము* అను పదమునకు అర్థం

ఏమిటని చూశాను. మరియు దాని అర్ధము, "అసమ్మతిని విత్తుట," లేదా——లేదా "విరోధముగా ఉండుట," అని వెబ్స్టర్ చెప్పుచున్నది, "అసమ్మతిని విత్తుట, ఏదో ఒక భిన్నమైనదానిని విత్తుట," లేదా, "ముందుగా ఉన్నదానికి వ్యతిరేకముగా ఉండుటయైయున్నది." కావున ఈ రాత్రియొక్క, పాఠము, నేను దానిని ఈ విధంగా పిలుస్తానని నేను అనుకున్నాను: *భేదమైన విత్తనము*. మరియు ఇప్పుడు మనం ఆయన వాక్యమును సమీపించుచుండగా ప్రభువు దానిని ఆశీర్వదిస్తాడని నమ్ముచున్నాను.

4 మరియు ఈ విత్తనము ఎలా పరిపక్వము చెందినదని, 36వ వచనము నుండి——నుండి 43 వరకు, ఆయన అనువాదమును ఇచ్చాడని కూడా మనకు తెలుసు. మరియు మనము అక్కడే ఉండగా, మనము దానిని కూడా చదువుదాము, ఇప్పుడు 36వ వచనము నుండి 43 వరకు.

> *మరియు అప్పుడు యేసు జనసమూహములను పంపివేసి, ఆయన ఇంటిలోనికి వెళ్ళగా: ఆయన శిష్యులు ఆయనయొద్దకు వచ్చి, పొలములోని గురుగులను గూర్చిన ఉపమానభావము, మాకు తెలియజెప్పుమనిరి.*
>
> *అందుకాయన వారితో ఇట్లనెను, మంచి విత్తనము విత్తువాడు మనుష్యకుమారుడు;*
>
> *మరియు పొలము లోకము; మంచి విత్తనములు రాజ్యసంబంధులు; కానీ గురుగులు దుష్టుని సంబంధులు;*
>
> *వాటిని విత్తే శత్రువు అపవాది; కోత యుగసమాప్తి; మరియు కోతకోయువారు దూతలు.*
>
> *గురుగులు ఏలాగు కూర్చబడి అగ్నిలో కాల్చివేయబడునో, ఆలాగే యుగ సమాప్తియందు జరుగును.*
>
> *మనుష్యకుమారుడు తన దూతలను పంపును, వారాయన రాజ్యములోనుండి ఆటంకములగు సకలమైనవాటిని, దుర్నీతిపరులను సమకూర్చి;*
>
> *మరియు ఒక అగ్నిలో, ఒక అగ్నిగుండములో పడవేయుదురు: మరియు అక్కడ రోధనయు, లేదా ఏడ్పును మరియు పండ్లుకొరుకుటయును ఉండును.*
>
> *అప్పుడు నీతిమంతులు తమ తండ్రి రాజ్యములో సూర్యునివలె తేజరిల్లుదురు.* చెవి గలవాడు...*వినును గాక.*

5 అక్కడ యేసు స్వయంగా తానే, ఆ ఉపమానమునకు భావమును ఇచ్చుచున్నాడు, కావున అటువంటప్పుడు ఆ అనువాదముయొక్క అర్థమేమిటో మనము ఎరిగియున్నాము. మరియు మనమిప్పుడు దీనిని, అనగా ఈ విత్తనములు విత్తుటను మరియు——మరియు కోతను సమీపిస్తుండగా, ఇప్పుడు ఆయన దీనిని అనువదిస్తాడు. మరియు పిదప యేసు ఈ ఉపమానమును ఆయనయొక్క దినములో మాట్లాడుచున్నాడు కానీ, అది యుగాంతమున, లేదా, కాలముయొక్క అంతమున, అనగా *ఈ* దినమున జరుగుననే

అర్థమునిచ్చుచున్నాడని నేను నమ్ముతున్నాను. మరియు ఈ రాత్రి ఈ చిన్న పాఠ్యాంశము మనము జీవిస్తున్న ఈ ఘడియకు ఎంతగానో సరిపోయే విధంగా ఉందని నేను నమ్ముచున్నాను, ఎందుకనగా "సమకూర్చుట అనేది యుగసమాప్తమందు జరుగును," అని యేసు ఇక్కడ స్పష్టంగా చెప్పాడు, అనగా అంతము జరుగునది అప్పుడేనని చెప్పాడు; మరియు గోధుమలను దేవుని రాజ్యములోనికి తీసుకొనివెళ్ళుటకు, గోధుమలు సమకూర్చబడుట, మరియు గురుగులు కూడా సమకూర్చబడి కాల్చివేయబడుట అప్పుడే జరుగును. మరియు అది ఈ విధంగా ఉన్నదని నేను నమ్ముచున్నాను.

6 మరియు మరొక లేఖనము నన్ను ఈ విధంగా నమ్మేటట్లు చేస్తుంది, నేను ఇక్కడ వ్రాసుకొనియున్నాను, అది మత్తయి 24:24 అయ్యున్నది, ఆ——ఆ విత్తనము——భేదమైన విత్తనము గూర్చి మాట్లాడుచు, అక్కడ ఇట్లు చెప్పబడినది. అది సాధ్యమైతే ఏర్పరచబడినవారిని సహితము మోసపుచ్చేంత సమీపముగా ఆ రెండూ ఉంటాయని యేసు చెప్పాడు. దాదాపు సరిగ్గా ఒకే విధంగా ఉంటాయి.

7 వర్షము నీతిమంతుల మీదను అనీతిమంతుల మీదను కురియునని, లేఖనములో మరొక చోట వ్రాయబడియున్నది.

8 నేను పెంతెకొస్తువారి మధ్యకు వెళ్ళిన నా మొట్టమొదటి అనుభవం నాకు జ్ఞాపకమున్నది. నేను ఇండియానాలోని, మిషవాకలో ఉన్నాను. మరియు నేను ఇలాగే ఉన్నటువంటి ఒక భవనములో, ఒక గొప్ప సమావేశములో ఉన్నాను, అక్కడికి దక్షిణ ఉత్తర ప్రాంతపువారు కూడివచ్చారు. ఎందుకనగా విభజనలు ఉన్నట్టి, ఆ దినములలో వారు అక్కడ కూడుకోవలసివచ్చినది. పెంతెకొస్తు సహోదరులయొక్క రెండు గొప్ప క్రమములు ఉన్నవి. అంతకుముందు నేనెన్నడు వారి గురించి వినలేదు లేదా వారిని కలవలేదు. భాషలు మాట్లాడుటను నేను విన్నట్టి మొట్టమొదటి సమయము అదేయైయున్నది. మరియు భవనములో, వరుస చివరిలో...నేను వారియొక్క సభ్యుడను కాను, నేను కేవలం ఒక యవ్వన బాప్టిస్టు సేవకుడనైయున్నాను, నేను ఆ వెనుక కూర్చొనియున్నాను. మరియు ఎవరైనా భాషలు మాట్లాడుటను నేను వినిన మొట్టమొదటిసారి నాకు జ్ఞాపకమున్నది, అదంతా ఏమిటో——ఏమిటో కూడా నాకు తెలియదు. మరియు అప్పుడు ముఖ్యంగా, ఈ ఇద్దరు పురుషులు, ముందు కూర్చొనియున్నారు, ఒకరు భాషలతో మాట్లాడుతున్నాడు మరియు మరొకరు ఇతడు చెప్పినదానికి అనువాదమిచ్చుచున్నాడు. మంచిది, అప్పుడక్కడ నేను నాకు సాధ్యమైనంతగా బైబిలు గ్రంథమును అధ్యయనం చేయడం మొదలుపెట్టాను, మరియు అది లేఖనానుసారమైనదే అని కనుగొన్నాను. అది సరిగ్గా లేఖనమైయున్నది, పరిశుద్ధాత్మ చేయునదైయున్నది.

9 సరి, అది జరిగి ఒక రోజైన తరువాత...ఆ రాత్రి నా హృదయం ఎంతగానో కలతచెందినది. నేను ఒక మొక్కజొన్న పొలంలో పడుకున్నాను. ఒక——ఒక——ఒక పడక కొనుక్కోవడానికి నా దగ్గర సరిపడా డబ్బులు లేవు, తిరిగి ఇంటికి వెళ్ళుటకు సరిపడా డబ్బులు మాత్రమే నా దగ్గరున్నవి, మరియు నేను నా అల్పాహారము కొరకు, రెండు రోజుల క్రితముపైయున్న, కొన్ని బన్నులను, లేదా అది, ఆ చుట్టబడియున్న ఆహారమును కొనుక్కున్నాను. మరియు నేను వారితో కలసి భోజనం చేయుటకు ఆహ్వానించబడ్డాను, అయితే ఇవ్వడానికి నా దగ్గర

అసలు డబ్బులేదు. ఆ దినములలో, అది 1933 లోని కష్టకాలములోయై యున్నది, కావున అది——అది చాలా కష్టంగా కొనసాగుచున్నది. మరియు కావున నేను ఇట్లనుకున్నాను, "సరే, నేను___నేను వారితో కలిసి తినగోరడంలేదు, కానీ వారు ఏమి కలిగియున్నారో నేను తెలుసుకొనగోరుచున్నాను. నేను కలిగిలేనిదానిని వారు కలిగియున్నారు."

10 కావున ఆ ఉదయము నేను___వారు నన్ను అడిగారు, "దైవసేవకులందరూ వేదిక మీదకు వచ్చి మరియు మీరు ఎవరు, ఎక్కడనుండి వచ్చారన్నది చెప్పి, మిమ్మల్ని మీరు తెలియజేసుకోండి."

11 సరి, నేను——నేను, "విలియం బ్రెన్హామ్, సువార్తికుడను, జఫర్సన్విల్," అని చెప్పి కూర్చున్నాను. మంచిది, ఆ సమయములో వేదికపైనున్న సేవకులందరిలో నేనే చాలా చిన్నవాడను. మరియు ఆ మరుసటి దినము మాట్లాడటానికి వారు నన్ను వేదికపైకి పిలచారు. మరప్పుడు నేను మాట్లాడిన తరువాత, అంతెందుకు, మేము గొప్ప సమయాన్ని కలిగియున్నాము, మరియు పిదప వారి సంఘములకు నన్ను ఆహ్వానిస్తున్న వివిధమైన ప్రజలను నేను కలిసాను. పిదప వారు___

12 దాని తరువాత, ఎందుకు, నేను ఇట్లనుకున్నాను, "భాషలతో మాట్లాడి మరియు దానిని అనువదించిన ఈ ఇద్దరు ప్రముఖ వ్యక్తులను నేను కలుసుకుంటే చాలు!" అది నా హృదయములో నన్ను మండించుచున్నది, నేను దానిని ఎంతగానో కోరుకున్నాను. మంచిది, ఆరంభములో నేను మీకు చెప్పినట్లుగా, మీరు పొందుకునే ఒక చిన్న వరమైయున్నది. మీకు తెలుసా, వరములు మరియు పిలుపులు మారుమనస్సు లేకుండానే పొందుకుంటారు, మీ జీవితకాలమంతా మీరు వాటిని కలిగియుంటారు, చూశారా, అవి దేవునియొక్క వరములైనట్లైతే, మీరు వాటితో జన్మిస్తారు. కావున నేను ఎల్లప్పుడూ, నేను ఒక చిన్నపిల్లవాడిగా ఉన్నప్పటినుండే, అవి ఎల్లప్పుడూ నాకు సంభవించినవి, నా జీవితమంతటిలో నన్ను ఎరిగియున్న ప్రజలు, అది నిజమని వారికి తెలుసు. సరి, నేను అనుకున్నయెడల___అదేమిటో అప్పుడు నాకు తెలియలేదు, మరియు దానిని ఒక దర్శనము అని అంటారు, అదేమిటో అప్పుడు నాకు తెలియలేదు. అయితే నేను ఇట్లనుకున్నాను, "నేను వారితో మాట్లాడగలిగితే చాలును!" సరి మరియు ఆ భవనంలో ఉన్న ఆత్మ, అది నిజంగా దేవుని ఆత్మ అన్నట్లుగానే అనిపించినది.

13 కావున నాకు——నాకు వారిలో ఒకరితో మాట్లాడే అవకాశం వచ్చినది, మరియు నేను అతణ్ణి కొన్ని ప్రశ్నలు అడిగాను, మరియు అతడు ఒక నిజమైన అసలైన క్రైస్తవుడైయున్నాడు. దానిలో ఎటువంటి సందేహం లేదు, ఆ వ్యక్తి ఒక నిజమైన విశ్వాసియైయున్నాడు. మరియు ఆ మరొక వ్యక్తి, నేను అతనితో మాట్లాడినప్పుడు, నేను ఎన్నడైనా ఒక వేషధారిని కలిసానంటే, అది అతడే. ఆ వ్యక్తి వాస్తవానికి___అతని భార్య గోధుమ-రంగు తలవెంట్రుకలుగల స్త్రీయైయున్నది, మరియు అతడు పిల్లల్ని___నల్లని-తలవెంట్రుకలుగల ఒక స్త్రీ ద్వారా ఇద్దరు పిల్లల్ని కన్నాడు. నేను ఇట్లనుకున్నాను, "మంచిది, ఇప్పుడేమిటి?" ఇదిగో విషయమిట్లున్నది, నాకు——నాకంతా గందరగోళంగా ఉన్నది. నేను ఒక మూలసూత్రవాదిని; అది తప్పక వాక్యమైయ్యుండవలసి యున్నది, లేదంటే అది సరియైనది కాదు. మరియు ఇక్కడ ఆ ఆత్మ ఉన్నది, నాకు తెసిలినదానంతటి

ప్రకారము, ఒకరు, నిజమైనవారని తేలినది; మరియు మరొకరు అసలు ఏ మాత్రం సరియైనవాడు కాదు; మరియు ఆత్మ ఆ ఇద్దరి మీదను కుమ్మరించబడుచున్నది. ఇప్పుడు, అది ఎలా జరుగగలదు?" అది, అది నన్ను గందరగోళంలో పడవేసినది.

14 రెండు సంవత్సరాల తరువాత, నేను ప్రార్థన చేసుకొనుటకు వెళ్ళే ఒక గుహలో నేను ప్రార్థన చేస్తూ ఉన్నాను. గుహలో ఉండుటవలన దుమ్ము పడినది, మరియు ఒక మధ్యాహ్నవేళకు నేను బయటకు వచ్చి, ఒక కొయ్యమీద నా బైబిలు గ్రంథమును పెట్టాను, మరియు గాలి వీచి, దానిని హెబ్రీ పత్రిక 6వ అధ్యాయమునకు తెరచినది. అంత్య దినములలో, మనము సత్యమునుండి పడిపోయి, మరియు మారుమనస్సు పొందునట్లు మనల్ని మనము నూతనపరచుకొనుటకు ప్రయత్నించినయెడల అది ఏ విధంగా ఉంటుందని, పాపమునకు బలి ఇక ఎంతమాత్రమును ఉండదని అది చెప్పుచున్నది, మరియు ఏ విధంగా ముండ్లతుప్పలును గచ్చ తీగెలును, విసర్జింపబడుటకు సమీపముగా ఉండి, తుదకు కాల్చివేయబడునో చెప్పుచున్నది; అయితే భూమిని తడిపి, దానిని సేద్యపరచుటకు, వర్షము తరచుగా, దానిమీద కురియును; కానీ ముండ్లతుప్పలును గచ్చ తీగెలును విసర్జింపబడును, అయితే గోధుమలు కూర్చబడునని చెప్పుచున్నది. మరియు నేను ఇట్లనుకున్నాను, "మంచిది, ఏదో అలా గాలి వీచడంవలన అది తెరుచుకున్నది." సరే, నేను మరలా బైబిలు గ్రంథమును క్రింద పెట్టాను. మరియు నేను ఇట్లనుకున్నాను, "మంచిది, ఇప్పుడు నేను..." మరియు ఇదిగో గాలి వచ్చి దానిని తెరచినది. అలా మూడుసార్లు జరిగినది. మరియు నేను ఇట్లనుకున్నాను, "మంచిది, ఇప్పుడు, అది వింతగా ఉన్నది."

15 మరియు అప్పుడు నేను పైకి లేస్తుండగా మరి నేను ఇట్లనుకున్నాను, "ప్రభువా, ఎక్కడైతే, 'ముండ్లతుప్పలు గచ్చతీగెలు విసర్జింపబడి, అంతమున కాల్చివేయబడును' అని ఉన్నదో, ఆ భాగమునకు నేను...వచ్చేటట్లు, నేను దానిని చదువుటకు, నీవెందుకని ఆ బైబిలు గ్రంథములో దానిని తెరుస్తున్నావు?" నేను ఇట్లనుకున్నాను, "ఎందుకని, నీవు నాకు దానిని తెరుస్తున్నావు?" మరియు నేను ఎదురుగా చూస్తుంటే...

16 ఇప్పుడు, ఈ వాస్తవమైన దర్శనాలు మీరు ఏమియు మొదలుపెట్టకుండానే వస్తాయి. అది దేవుడు అంతే. చూశారా? నేను చూడగా నా ఎదురుగా భూమి తిరుగుతూ ఉండటం నాకు కనబడినది, మరియు అదంతా దున్నబడియుండుటను నేను చూశాను. తెల్లని వస్త్రాలను ధరించియున్న ఒక మనిషి అక్కడున్నాడు, గోధుమలను విత్తుతూ వెళ్ళాడు. అతడు భూమియందంతటా విత్తుచూ వెళ్ళిన తరువాత; భయంకరముగా కనిపించుచున్న, ఒక మనిషి వచ్చాడు, అతడు నల్లటి దుస్తులను ధరించియున్నాడు, మరియు అతడు దానిమీదంతా కలుపు విత్తనాలను చల్లుతూ ఉన్నాడు. ఆ రెండూ కలసి పైకి ఎదిగినవి. మరియు అవి పైకి ఎదిగినప్పుడు, ఆ రెండూ దాహముతో ఉన్నవి, ఎందుకనగా వర్షము అవసరమైయుండినది. మరియు ప్రతీ ఒక్కటి, దాని చిన్న తలను వంచుకొని, "ప్రభువా, వర్షమును పంపుము, వర్షమును పంపుము" అని ప్రార్థిస్తున్నట్లుగా అగుపించినవి. మరియు దట్టమైన మేఘములు అలుముకున్నవి, మరియు వర్షం ఆ రెండిటి మీదను

కురిసినది. అది కురిసినప్పుడు, ఆ చిన్న గోధుమ గంతులు వేస్తూ, “ప్రభువుకు స్తోత్రము! ప్రభువుకు స్తోత్రము!” అని చెప్పడం ప్రారంభించినది. మరియు అదే ప్రక్కన, ఈ చిన్న కలుపుమొక్క కూడా గంతులు వేస్తూ, “ప్రభువుకు స్తోత్రము! ప్రభువుకు స్తోత్రము!” అని చెప్పినది.

17 మరియు అప్పుడు ఆ దర్శనము అనువదించబడినది: వర్షము నీతిమంతుల మీదను అనీతిమంతుల మీదను కురుస్తుంది. ఒకే ఆత్మ ఒక కూటములో కుమ్మరించబడి, మరియు అందరూ దానిలో ఆనందించగలరు: వేషధారులు, క్రైస్తవులు, మరియు అందరూ కలిసి ఆనందించగలరు. ఖచ్చితముగా వాస్తవము. అయితే అది ఏమిటి? వారి ఫలములవలన వారు తెలియపరచబడతారు. చూశారా? అది తెలియపరచబడే ఒకే ఒక్క మార్గం అదేయైయున్నది.

18 ఇప్పుడు మీరు దీనిని చూస్తారు, అదేమిటనగా అడవి అటుకులు, లేదా అడవి గోధుమలు మరియు గింజలు కొన్నిసార్లు, ఒక అసలైన, దేశీయ ధాన్యమును ఎంత దగ్గరగా అనుకరిస్తాయంటే అవి ఏర్పరచబడినవారిని సైతం మోసపుచ్చుతాయి. ఈ విషయాలు బోధించబడి మరియు వీటి గురించి మాట్లాడవలసిన, ఒక సరియైన కాలములో మనము జీవిస్తున్నామని నేను అనుకుంటున్నాను.

19 41 వ వచనములో గమనించండి, ఆ రెండు ఎంతో సమీపంగా ఉంటాయి, అంత్య దినములలో ఎంత సమీపంగా ఉంటాయంటే ఆయన--- వాటిని వేరుచేయుడానికి ఆయన ఏదో ఒక ఫలానా సంఘము మీద ఆధారపడలేడు, వాటిని వేరుచేయడానికి, ఉదాహరణకు, మెథడిస్టు లేదా బ్యాప్టిస్టు, లేదా పెంతెకొస్తు మీద ఆధారపడలేడు. ఆయన ఇట్లు చెప్పాడు, “వాటిని వేరుచేయడానికి ఆయన తన దూతలను పంపును.” ఒక వేర్పాటును తీసుకొనివచ్చుటకు, మంచి చెడుల మధ్య ఒక విభజనను తీసుకొనివచ్చుటకు ఒక దూత వచ్చుచున్నాడు, మరియు ప్రభువుయొక్క దూత తప్ప వేరవరును దానిని చేయలేరు. ఏది మంచిదో ఏది చెడ్డదో అని చెప్పబోయేది ఆయనే. కడవరి కాలములలో తన దూతలను పంపిస్తాడని దేవుడు చెప్పాడు. ఇప్పటివరకు వచ్చిన దూతలు కాదు, కానీ కడవరి కాలపు దూతలు, మరియు వారు సమకూర్చుతారు. ఇప్పుడు ఇది కోతకాలము వచ్చుటయైయున్నదని మనకు తెలుసు. ఇప్పుడు, ఒక దూత అనగా వాస్తవంగా ఒక “వర్తమానికుడు,” అని అనువదించబడినది. మరియు ఏడు సంఘములకు, మరియు ఇప్పుడు---కాదు, సంఘకాలములగుండ ఏడుగురు దూతలున్నారని మనం చూస్తున్నాము.

20 విత్తువారు ఎవరని, మరియు ఆ విత్తనములు ఏమైయున్నవని ఆయన చెప్పాడో గమనించండి. ఒకటి, విత్తువాడు ఆయనేయైయున్నాడు, దేవుని కుమారుడైయున్నాడు, ఆయన విత్తనములు విత్తుతూ వెళ్ళాడు. మరియు ఆయన వెనుకనే ఒక శత్రువు వచ్చాడు, వాడు అపవాదియైయున్నాడు, మరియు సరియైన విత్తనము విత్తబడిన తరువాత, భేదమైన విత్తనమును విత్తాడు. ఇప్పుడు, స్నేహితులారా, మనము ఒక లోకమును కలిగియున్నప్పటినుండి ప్రతి కాలములోను అది జరిగినది. ఖచ్చితముగా. ఆది నుండి కూడా, అది అదే కార్యమును ప్రారంభించినది.

21 ఇప్పుడు ఆయన ఇట్లు చెప్పాడు, "దేవునియొక్క విత్తనము, దేవునియొక్క వాక్యమైయున్నది." ఒక ఫలానా చోట, యేసు ఇట్లు చెప్పాడు, అదేమిటనగా "వాక్యము ఒక విత్తనమైయున్నది." మరియు ప్రతీ విత్తనము దాని జాతి ప్రకారమైనదానిని మొలిపిస్తుంది. మరియు ఇప్పుడు క్రైస్తవుడు, దేవుని పిల్లలు, రాజ్యముయొక్క పిల్లలు దేవునియొక్క విత్తనమైనట్లైతే, అప్పుడు వారు తప్పక దేవునియొక్క వాక్యమైయుండవలసి యున్నారు, ఆ కాలముయొక్క వాగ్దాన విత్తనముగా ఉండుటకు, వారు జీవిస్తున్న కాలములో ప్రత్యక్షపరచబడిన దేవుని వాక్యమైయుండవలసి యున్నారు. ఆదియందు దేవుడు తన వాక్యమును ఇచ్చాడు, మరియు ప్రతీ కాలము దానియొక్క విత్తనమును, దానియొక్క సమయమును, దానియొక్క వాగ్దానములను కలిగియున్నది.

22 ఇప్పుడు, నోవహు రంగము మీదికి వచ్చినప్పుడు, మరి అతడు దేవునియొక్క విత్తనమైయున్నాడు, ఆ కాలమునకు దేవునియొక్క వాక్యమైయున్నాడు.

23 మోషే వచ్చినప్పుడు, అతడు నోవహుయొక్క వర్తమానముతో రాలేడు, అది పనిచేయదు, ఎందుకనగా ఆ సమయములో అతడే దేవునియొక్క విత్తనమైయున్నాడు.

24 పిదప క్రీస్తు వచ్చినప్పుడు, ఆయన నోవహు కాలపుదానితో లేదా మోషే కాలపుదానితో రాలేడు; అది ఆయనయొక్క సమయమైయున్నది, ఏలయనగా ఒక కన్యక గర్భవతియై ఒక కుమారుని కనవలసియున్నది, మరియు ఆయనే మెస్సీయగా ఉంటాడు.

25 ఇప్పుడు, మనము లూథర్ కాలముగుండా, వెస్లీ కాలముగుండా (అనగా మెథడిస్టు కాలముగుండా), ఆ కాలములన్నిటి గుండా, మరియు పెంతెకొస్తు కాలముగుండా జీవించియున్నాము, మరియు ప్రతీ కాలమునకు ఒక వాగ్దాన వాక్యము ఇవ్వబడినది. మరియు ఆ కాలములో, ఆ వాగ్దాన వాక్యమును ప్రత్యక్షపరచిన ప్రజలు, ఆ కాలములోని విత్తనమైయున్నారు, సరిగ్గా ఇక్కడ యేసు చెప్పినదాని ప్రకారంగా, "వారే రాజ్యముయొక్క పిల్లలైయున్నారు." అది నిజము. ఆయన పిల్లల ద్వారా పరిశుద్ధాత్మయొక్క ప్రత్యక్షత పనిచేయుచున్నట్టివారే ఆ కాలమునకు రాజ్యముయొక్క విత్తనమైయున్నారు.

26 గమనించండి, గురుగులను విత్తినవాడు ఒకడు, ఆ శత్రువు, సాతానుడైయున్నాడు, విభేదమును, లేదా ఆ—ఆ భేదమైన విత్తనమును విత్తినది వాడే, ఈ భయంకరమైన కార్యమును చేసిన దోషి వాడే. సాతానుడు ఆదినుండి వాడి విత్తనాన్ని విత్తియున్నాడు, దేవుడు తన మొట్టమొదటి మానవులను భూమిమీద పెట్టినప్పటినుండైయున్నది. ఆదాము, అవును, అప్పటికీ ఒక—ఒక సత్యమును గూర్చిన జ్ఞానము, మరియు మంచి చెడ్డలను గూర్చిన జ్ఞానము ఉన్నదని ఎరిగియున్ననూ, అప్పటికింకా అతడు ఆ స్థితికి వచ్చియుండలేదు.

27 అయితే దేవుడు తన పిల్లలకు, వారి భద్రత కొరకు ఆయనయొక్క వాక్యమును ఇచ్చాడని మనము కనుగొంటాము. వారి...దేవునియొక్క వాక్యము తప్ప మరొక భద్రత మనకు లేదు. అదియే మనయొక్క భద్రతయైయున్నది. ఎటువంటి బాంబులు, ఎటువంటి ఆశ్రయములు, ఎటువంటి దాగుకునే

స్థలాలు లేవు, ఎటువంటి ఆరిజోనాలు లేదా ఎటువంటి కాలిఫోర్నియాలు, లేదా వేరే ఏమియును లేవు; మనకు ఒకే ఒక్క భద్రత ఉన్నది, మరది వాక్యమైయున్నది. మరియు ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించినది, మరది యేసుక్రీస్తేయైయున్నాడు. మనకున్న ఒకే ఒక్క భద్రత ఆయనేయైయున్నాడు. ఆయనలో ఉండుటను బట్టి, మనము క్షేమముగా ఉన్నాము.

28 ఒక నిజమైన విశ్వాసిపైన పాపమనేది అసలు ఆరోపించబడదు. మీకు అది తెలుసా? దేవుని మూలముగా పుట్టినవాడు, పాపము చేయజాలడు, అతడు పాపము చేయలేడు. చూశారా? అది కనీసం ఆరోపించబడదు. అంతెందుకు, దావీదు ఇట్లన్నాడు, "దేవుని చేత పాపము ఆరోపించబడనివాడు ధన్యుడు." నీవు క్రీస్తులో ఉన్నప్పుడు, పాపము చేయాలనే ఏ కోరిక నీకు ఉండదు. "ఆరాధికుడు, ఒక్కసారి శుద్ధపరచబడిన తరువాత, ఇక పాపమును గూర్చిన జ్ఞప్తి అతనికి ఉండదు," నీవు దానిని కోరుకోవు. ఇప్పుడు, లోకము దృష్టిలో, నీవొక పాపిగా ఉండవచ్చు; కానీ, దేవునికైతే, నీవు అట్లు కాదు, ఎందుకనగా నీవు క్రీస్తులో ఉన్నావు. పాపము లేని ఒకరిలో నీవు ఉండగా, మరియు నీవు ఎవరిలో ఉన్నావో ఆయనను మాత్రమే దేవుడు చూస్తుండగా, నీవు ఒక పాపివి ఎలా అవుతావు?

29 ఇప్పుడు ఈ కోతకాలము. ఆదియందు, దేవుడు భూమిపైన తన విత్తనమును విత్తి మరియు దానిని తన పిల్లలయొక్క, అనగా తన కుటుంబముయొక్క హృదయములలో ఉంచినప్పుడు, ఆ వాక్య ప్రకారము జీవించడమే, అది మాత్రమే వారియొక్క భద్రతయైయున్నది, ఆ వాక్య ప్రకారము జీవించడమే! ఇదిగో శత్రువు లోపలికి వచ్చి మరియు దేవుని వాక్యమునకు విరుద్ధంగా ఆ భేదమైన విత్తనాన్ని విత్తుటద్వారా, ఆ కంచెను బ్రద్దలు చేసాడు. ఆదిలో అది భేదమైనది అయినట్లైతే, ఇప్పుడును అది అంతే. దేవునియొక్క వాక్యమునకు దేనినైనా జోడించే ఏదైనా, అది ఇంకనూ భేదమైన విత్తనమేయైయున్నది! అది ఎక్కడనుండి వస్తుంది అన్నది నేను లెక్కచేయను, అది సంఘసంస్థ నుండి వచ్చినాగాని, అది సైనిక బలమునుండి వచ్చినాగాని, అది రాజకీయ అధికారముల నుండి వచ్చినాగాని, దేవుని వాక్యమునకు విరుద్ధముగానున్న ఏదైనాసరే, అది భేదమైన విత్తనమైయున్నది.

30 ఒక వ్యక్తి నిలబడి మరియు తాను ఒక సువార్త బోధకుడని చెప్పి, మరియు "అద్భుతాలు జరుగు దినములు గతించిపోయినవి," అని చెప్పుచున్నయెడల, అది భేదమైన విత్తనమైయున్నది. ఒక వ్యక్తి నిలబడి, తాను ఒక సేవకుడని, ఎక్కడో ఒక చోట ఒక సంఘానికి సంఘకాపరియని చెప్పి, మరియు (ఒక్క భౌతిక శరీరము తప్ప), ప్రతీ చిన్న విషయములోను యేసుక్రీస్తు ఒక్కటేరీతిగా ఉన్నాడని, నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని అతడు నమ్మకపోతే, అది భేదమైన విత్తనమైయున్నది. "అద్భుతాలు మరియు అపొస్తలుల కాలము గతించిపోయినది" అని అతడు చెప్పినప్పుడు, అది భేదమైన విత్తనమైయున్నది. "దైవిక స్వస్థత అనునటువంటిది ఏదియు లేదు," అని వారు చెప్పినప్పుడు, అది భేదమైన విత్తనమైయున్నది. మరియు లోకమంతా దానితో నిండియున్నది. అవి చుట్టుముట్టి మరియు గోధుమలకు ఊపిరాడకుండా చేస్తాయి.

31 భేదమైన విత్తనమును విత్తిన మొదటివాడు "అపవాది" అని ముద్రించబడుటను మనము గమనిస్తాము, మరది ఆదికాండము 1లో

ఉన్నదని, మనకు తెలుసు. ఇప్పుడిక్కడ మత్తయి సువార్త, 13వ అధ్యాయములో, మనము ఇట్లు——ఇట్లు కనుగొంటాము, యేసు ఇంకనూ తన వాక్యమునకు విరుద్ధంగానున్న దేనికైనా "అపవాది" గానే ముద్రవేయుచున్నాడు. మరియు ఈ 1956 లో, దేవునియొక్క వ్రాయబడిన వాక్యమునకు విరుద్ధంగా, భేదమైనదానిని విత్తుచున్నది ఏదైనా సరే, లేదా దానికి ఎటువంటి స్వంత అనువాదమును ఇచ్చుచున్నదైనా సరే, అది భేదమైన విత్తనమైయున్నది. దేవుడు దానిని ఘనపరచడు. ఆయన అలా చేయలేడు. అది కలవదు. అది నిశ్చయంగా కలవదు. అది ఆవగింజ వంటిది; అది దేనితోనూ కలవదు, మీరు దానిని సంకరము చేయలేరు, అది ఆ అసలైనదై ఉండవలసియున్నది. భేదమైన విత్తనము!

32 ఇప్పుడు మనము కనుగొంటాము, ఏదెను తోటలో దేవుడు ఆయనయొక్క విత్తనమును విత్తినప్పుడు, అది ఒక హేబెలును తీసుకొనివచ్చిందని మనము కనుగొంటాము. కానీ సాతానుడు వానియొక్క భేదమైన విత్తనమును విత్తినప్పుడు, అది ఒక కయీనును తీసుకొనివచ్చినది. ఒకరు ఒక నీతిమంతుడిని తీసుకొనివచ్చారు; ఒకడు ఒక అనీతిమంతుడిని తీసుకొనివచ్చాడు. హవ్వ దేవునియొక్క వాక్యమునకు విరుద్ధంగా, భేదమైన వాక్యమును విన్నది గనుక, మరి ఆ విషయము సరిగ్గా అక్కడే పాపపు ముద్ద దొర్లుటను ప్రారంభించినది, మరియు అది అప్పటినుండి దొర్లుతూనే ఉన్నది. మరియు దూతలు వచ్చి, దానిని వేరుచేసేంతవరకు, మనమెన్నడూ దానంతటినీ బయటకు తీయలేము, మరియు దేవుడు తన పిల్లలను రాజ్యములోనికి తీసుకుంటాడు, మరియు గురుగులు కాల్చివేయబడతాయి. ఆ రెండు ద్రాక్షాలను గమనించండి.

33 ఈ అంశముపై కొనసాగుటకు మనకు ఎక్కువ సమయమున్నట్లైతే బాగుండును, అయితే కేవలం ప్రాముఖ్యమైన విషయాలను తాకుదాం, తద్వారా మనము తదుపరి కొద్ది నిమిషాలలో నేరుగా రోగుల కొరకు ప్రార్థించుటను ప్రారంభించవచ్చును.

34 గమనించండి, ఈ రాత్రి మన పాఠ్యభాగమైయున్న మత్తయిలో 13వ అధ్యాయంలో కూడా, ఇక్కడ, "వాటిని కలిసి ఎదగనీయుడి" అని సరిగ్గా దేవుడు చెప్పినట్లుగానే, వారి విత్తనాలు కలిసి ఎదిగాయి. ఇప్పుడు, కయీను నోదు దేశమునకు వెళ్ళి, తనకొక భార్యను కనుగొని, మరియు పెండ్లి చేసుకున్నాడు; మరియు హేబెలు చంపబడ్డాడు, మరియు అతని స్థానమును తీసుకొనుటకు దేవుడు షేతును లేపాడు. మరియు మంచి చెడుల మధ్య, ఆ తరాలు ముందుకు సాగడం ప్రారంభమైనది. ఇప్పుడు, కాలప్రవాహములో, వారిరువురు కలిసి పెరుగుటను, మనము గమనిస్తాము, మరియు దేవుడు...అది ఎంత దుష్టత్వముగా మారిపోయిందంటే దేవుడు దానిని నాశనము చేయాల్సివచ్చినది.

35 అయితే తుదకు అవి ఎంతగా పైకి వచ్చాయంటే ఆ రెండు విత్తనాలు అనగా, భేదమైన విత్తనం మరియు దేవునియొక్క విత్తనం, అవి వాటియొక్క అసలైన తలలను పైకెత్తాయి, మరియు అవి యూదాలో మరియు యేసుక్రీస్తులో ఉన్నాయి. ఏలయనగా, ఆయన దేవునియొక్క విత్తనమైయున్నాడు, ఆయన దేవునిసృష్టికి ఆదియైయున్నాడు, ఆయన దేవుడు కాక మరొకటి కాదు. మరియు ఇస్కరియోతు యూదా నాశనపుత్రునిగా జన్మించాడు, పాతాళము నుండి వచ్చాడు, తిరిగి పాతాళమునకు వెళ్ళాడు. యేసుక్రీస్తు దేవునియొక్క

కుమారుడు, ప్రత్యక్షపరచబడిన దేవుని వాక్యమైయున్నాడు. ఇస్కరియోతు యూదా, అతనియొక్క భేదముతో, అపవాదియొక్క విత్తనమైయున్నాడు, మోసపుచ్చుటకు, లోకములోనికి వచ్చాడు; సరిగ్గా అతనియొక్క తండ్రియైన, కయీను, ఆరంభములో ఉన్నట్లుగానే ఉన్నాడు.

36 యూదా సంఘములో కేవలం నటించాడంతే. అతడు నిజంగా యదార్థంగా లేడు. అతడు నిజంగా విశ్వాసమును కలిగిలేడు; అతడు కలిగియుంటే అతడు యేసుకు ఎన్నడూ ద్రోహం చేసియుండేవాడు కాడు. కానీ, చూడండి, అతడు ఆ భేదమైన విత్తనాన్ని విత్తాడు. అతడు లోకముతోను, డబ్బుతోనూ స్నేహము చేస్తూ, మరియు యేసుతో కూడా స్నేహం కలిగియుండగలడని అనుకున్నాడు, అయితే దాని విషయమై అతడేదైనా చేయడానికి అప్పటికే సమయమైపోయినది. మరణ ఘడియ వచ్చియుండగా, అతడి ఈ దుష్ట కార్యమును చేసినప్పుడు, ముందుకు వెళ్ళడానికి మరియు వెనుకకు తిరిగి రావడానికి మధ్యనున్న ఆ వేరుపరచు గీతను అతడు దాటివేశాడు. ఒక మోసగాడిగా, అతడు వెళ్ళిన మార్గములోనే అతడు వెళ్ళవలసివచ్చినది. అతడు భేదమైన విత్తనాన్ని విత్తాడు, ఆ దినమందున్న గొప్ప సంఘసంస్థలు, పరిసయ్యులు మరియు సద్దూకయ్యుల సానుభూతిని పొందుటకు అతడు ప్రయత్నించాడు. మరియు తన కొరకు తాను కొంత డబ్బును సంపాదించుకొని, ప్రజలలో పేరుగాంచినవాడిగా అవుతాడని అనుకున్నాడు. అనేకులు ఆ భేదమైనదానిలోనికి వెళ్ళుటకు అది కారణం కాకపోతే మరింకేమిటి, మనుష్యునియొక్క సానుభూతిని పొందుటకు ప్రయత్నించుట! మనము దేవుని దయను పొందుదాము, మనుష్యుని దయను కాదు. అయితే అతనిలో ఈ భేదములు మొలకెత్తినప్పుడు యూదా చేసినది అదేయైయున్నది.

37 మరియు యేసు వాక్యమైయున్నాడని మనకు తెలుసు, పరిశుద్ధ యోహాను 1, ఇట్లు చెప్పినది, "ఆదియందు వాక్యముండెను, మరియు వాక్యము దేవునియొద్ద ఉండెను, మరియు వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరధారియై ఇక్కడ మన మధ్య నివసించెను." పిదప, వాక్యము ఒక విత్తనమైయున్నది, తరువాత ఆ విత్తనము శరీరధారియై మన మధ్య నివసించినది.

38 యూదా శత్రువుయొక్క విత్తనమైయుండి మరియు భేదమైన విత్తనమైనట్లైతే, అది కూడా ఇస్కరియోతు యూదా అనే వ్యక్తిలో శరీరధారియై మన మధ్య నివసించినది. అతడెన్నడూ అసలైన, నిజమైన విశ్వాసమును కలిగియుండలేదు. విశ్వాసము అని అతడు అనుకున్నటువంటి ఒకదానిని అతడు కలిగియున్నాడు. విశ్వాసమును కలిగియుండుట అనునది ఒకటి ఉన్నది; మరియు కల్పితమైన–విశ్వాసము అనునది ఒకటి ఉన్నది.

39 మరియు దేవునియొక్క అసలైన విశ్వాసము దేవుడిని నమ్ముతుంది, మరియు దేవుడు వాక్యమైయున్నాడు, అది దానికి ఎన్నడూ దేనినీ కలపదు. మనము ఒక్క మాటను కలిపినా, లేదా ఒక్క మాటను తీసివేసినా, జీవ గ్రంథములోనుండి మన భాగము తీసివేయబడుతుందని బైబిలు గ్రంథము మనకు చెప్పుచున్నది, ప్రకటన 22:18, చివరి ముగింపు అధ్యాయము.

40 ఆదియందు, బైబిలు గ్రంథములోని మొదటి పుస్తకంలో, దానిలోని ఒక్క వాక్యమును కూడా దాటవద్దని దేవుడు వారితో చెప్పాడు, "ప్రతి మాట ప్రకారము జీవించవలసియున్నది," వారు ఆ మాటవలన జీవించవలసియున్నారు.

గ్రంథములోని మధ్యభాగములో, యేసు వచ్చి, మరియు తన కాలములో దానిని చెప్పాడు, ఇట్లన్నాడు, "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని, దేవుని నోటనుండి——నుండి వచ్చు ప్రతి మాటవలన జీవించును." మరియు ప్రకటన గ్రంథములోని ముగింపు కాలములో, మనకు, ముందుగానే ఇట్లు చెప్పబడినది, "ఎవడైనను ఈ గ్రంథములోనుండి ఒక్క మాటయైనను తీసివేసినయెడల, లేక దానికి ఒక్కటైనను కలిపినయెడల, జీవ గ్రంథములో నుండి అతని భాగము తీసివేయబడును."

41 కాబట్టి ఛాయవంటిదేదియు ఉండజాలదు, కేవలం దేవునియొక్క అసలైన, సంకరములేని వాక్యము మాత్రమే ఉంటుంది! అనగా మనుషుల ఇచ్ఛవలనో, లేదా కరచాలనము చేయుటవలనో, లేదా ఏదో ఒక విధమైన బాప్తిస్మము పొందుటవలనో కాక, పరిశుద్ధాత్మవలన, దేవునియొక్క ఆత్మలో జన్మించి, మరియు వాక్యము దానికదే వారిగుండా ప్రత్యక్షపరచుకుంటున్న, దేవుని కుమారులు, మరియు దేవుని కుమార్తెలైయున్నారు. వారే దేవునియొక్క అసలైన విత్తనమైయున్నారు!

42 శత్రువు సంఘములో చేరి మరియు ఒక సిద్ధాంతములోనో లేదా మరిదేనిలోనో ఎంతో నిష్ఠగలవానిగా మారతాడు. కాని అది కాదు…దేవుని వాక్యముయొక్క అసలైన సత్యమును వక్రీకరించునట్లు జోక్యము చేసుకునేదేదైనా, అది భేదమైనదేయై యున్నది.

43 మరియు మనకెలా తెలుస్తుంది? మనము ఇట్లంటాము, "సరి, వారు, నీకు దానిని అనువదించడానికి హక్కున్నదా?" లేదు, అయ్యా! దేవుని వాక్యమును అనువదించుటకు ఏ మనుష్యుడికీ హక్కు లేదు. ఆయనే తన స్వంత అనువాదకుడైయున్నాడు. ఆయన దానిని వాగ్దానము చేస్తాడు, పిదప ఆయన దానిని నెరవేరుస్తాడు, అదే దానియొక్క అనువాదము. ఆయన దానిని వాగ్దానము చేసినప్పుడు, పిదప ఆయన దానిని నెరవేరుస్తాడు, అదే దానియొక్క అనువాదమైయున్నది. దేవునియొక్క వాక్యమునకు విరోధముగా ఉన్నదేదైనా భేదమైనదైయున్నది! ఖచ్చితంగా!

44 ఇప్పుడు, నేను చెప్పినట్లుగా, యూదా ఎటువంటి నిజమైన విశ్వాసమును కలిగిలేడు. అతడు ఒక కల్పితమైన-విశ్వాసమును కలిగియున్నాడు. అది దేవుని కుమారుడని అతడు అనుకున్నటువంటి ఒక——ఒక విశ్వాసమును అతడు కలిగియున్నాడు కానీ, అది దేవుని కుమారుడని అతడు ఎరిగియుండలేదు. ఎరిగియుంటే అతడు దానిని చేసియుండేవాడు కాడు. మరియు సత్యమైయున్న ఈ దేవుని వాక్యపు విషయంలో రాజీపడే ఏ మనుష్యుడైనా, అతడు ఒక కల్పితమైన-విశ్వాసమును కలిగియున్నట్లే. దేవునియొక్క అసలైన సేవకుడు ఆ వాక్యమును హత్తుకొనియుంటాడు.

45 కొన్ని రాత్రుల క్రితము, ఆరిజోనాకు చెందిన ఒక సేవకుడు, ఇక్కడ ఈ పట్టణములో ఉన్న, ఒక గొప్ప, పేరుగాంచిన పాఠశాలకు చెందినవాడు, నా దగ్గరకు వచ్చి మరియు ఇట్లన్నాడు, "నీకు సమయమునప్పుడు" (నేను ఇట్లన్నాను…) "ఒక విషయములో నేను——నేను నిన్ను సరిచేయాలనుకుంటున్నాను."

అందుకు నేను ఇట్లన్నాను, “నాకు తెలిసిన మంచి అవకాశము ఇదేయైయున్నది. వచ్చేయ్.”

46 మరియు కావున అతడు వచ్చాడు, అతడు ఇట్లన్నాడు, “మిస్టర్. బ్రెన్హామ్, నీవు ప్రయత్నిస్తున్నావు,” ఇట్లన్నాడు, “నీవు యథార్థవంతుడవు మరియు సత్యవంతుడవు అని నేను నమ్ముతున్నాను, కానీ నీవు ప్రపంచానికి అపొస్తలుల సిద్ధాంతాన్ని పరిచయం చేయడానికి ప్రయత్నిస్తున్నావు.” ఇంకా ఇట్లన్నాడు, “అపొస్తలుల కాలము అపొస్తలులతోనే ఆగిపోయినది.”

47 నేను ఇట్లన్నాను, “నా సహోదరుడా, నేను నిన్ను అడగాలనుకుంటున్న మొదటి విషయమేమిటనగా, దేవునియొక్క ప్రతీ వాక్యము ప్రేరేపించబడినదే అని నీవు నమ్ముతావా?”

అతడు ఇట్లు చెప్పాడు, “అవును, అయ్యా, నేను ఖచ్చితంగా నమ్ముతాను.”

48 నేను ఇట్లన్నాను, “అటువంటప్పుడు, అపొస్తలుల కాలము ఎక్కడ ఆగిపోయినదో వాక్యములో నీవు నాకు చూపిస్తావా? ఇప్పుడు, అది ఎక్కడున్నదో నీవు నాకు చూపించు, నేను కూడా నీతోపాటు నమ్ముతాను.” మరియు నేను ఇట్లన్నాను, “అపొస్తలుల కార్యములను వ్రాసినవాడు, రాజ్యముయొక్క తాళపుచెవులను కలిగియున్నవాడు, అపొస్తలుల కాలము పరిచయం చేయబడిన పెంతెకొస్తు దినమున, ‘పురుషులారా మరియు సహోదరులారా, రక్షింపబడుటకు మేము ఏమి చేతుము?’ అని వారడిగినప్పుడు అతడు ఇట్లు చెప్పాడు, ‘మీలో ప్రతి ఒక్కడును, మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము, యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుడి, మరియు అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందెదరు, ఏలయనగా ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును, మరియు దూరస్థులందరికినీ, అనగా మన ప్రభువైన దేవుడు తనయొద్దకు పిలచిన వారందరికీ చెందును.’ ఇప్పుడు, వాక్యము దానినది ఎలా వ్యతిరేకించుకోగలదు?”

ఆ మనుష్యుడు ఇట్లన్నాడు, “ఈ రాత్రి నాకు భయంకరమైన జలుబు ఉన్నది.”

నేను ఇట్లన్నాను, “నేను కూడా, అదే అనుకుంటున్నాను.” చూశారా?

49 ఇప్పుడు మీరు నాకు చెప్పండి, దేవుడింకనూ పిలచుచున్నాడా? దేవుడు ఇంకనూ పిలచుచున్నట్లైతే, మరప్పుడు అపొస్తలుల కాలము ఇంకనూ ఉనికిలో ఉన్నట్లే. నిశ్చయంగా! మన ప్రభువైన దేవుడు తన యొద్దకు పిలచువారందరూ, పిలచువారందరూ, మీదటికి ఎందరిని పిలుస్తాడో వారందరూ, ఆయన పిలచువారందరూ, అది ఇంకనూ అపొస్తలుల కాలముగానే ఉంటుంది, ఏలయనగా యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు.

50 ఇప్పుడు, ఈ భేదమైనది ప్రతి కాలముగుండా విత్తబడియున్నదని మనము కనుగొంటాము. తదుపరి పది లేక పదిహేను నిమిషాలలో దానిని చెప్పుకోగలిగితే, నేను దానిని చేసేవాణ్ణి, కానీ అది సాధ్యం కాదు. కాలములన్నిటి గుండా---మనము, దాదాపుగా మనలో అందరూ బైబిలు గ్రంథమును చదువుతారు. మరియు ఇప్పుడు యేసు వచ్చినప్పటి వలెనున్నది, మరియు ఆయన ఆ భేదమైనదానిని, ఆ విరుద్ధమైనదానిని కనుగొన్నాడు. ఆయన శరీరధారియైన వాక్యమైయున్నాడు, ఆయన వాక్యమునకు దేవునియొక్క

అనువాదమైయున్నాడు, ఎందుకనగా ఆయన ఇట్లు చెప్పాడు, "లేఖనములను పరిశోధించుడి, వాటియందు నిత్యజీవము కలదని మీరు తలంచుచున్నారు కదా, మరి అవియే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి." అదిగో అక్కడే అది ఉన్నది. ఆయనే—ఆయనే వాక్యముయొక్క అనువాదమైయున్నాడు. మరియు ఈ కాలములో దేవునియొక్క తిరిగి-జన్మించిన ప్రతి కుమారుడు మరియు కుమార్తె వాక్యముయొక్క అనువాదమైయున్నారు. మీరు మనుష్యులందరిచేత చదువబడుచున్నట్టి, వ్రాయబడిన పత్రికలైయున్నారు. అవును.

51 గమనించండి, ఆయన ఇట్లన్నాడు, "వారు భేదమైనదానిని దేవోపదేశమని బోధించుచు, నన్ను వ్యర్థముగా ఆరాధించుదురు. వారు భేదమైనదానిని, మానవుల పద్ధతులను, మానవుల ఆచారములను దేవోపదేశములని బోధించుచు, వ్యర్థముగా నన్ను ఆరాధించుదురు, దేవుని వాక్యముతో దానికి ఎటువంటి సంబంధము లేకుండగనే, దానిని దేవుని వాక్యమని బోధించుదురు."

52 చూడండి, ప్రతీ కాలము అటువంటి పంటను ఉత్పత్తి చేసినది, ప్రతీ కాలము దానిని చేసినది, మరియు మన కాలమునకు ఎటువంటి మినహాయింపు లేదు. మనము కూడా అదే విషయాన్ని కలిగియున్నాము, మరియు అన్ని కాలములను ఏకము చేస్తే ఉన్నదానికంటే ఎక్కువే ఉన్నట్టి ఒక కాలమును కలిగియున్నాము, ఏలయనగా ఇది ప్రపంచ చరిత్రయొక్క ముగింపుయైయున్నది. భూమి మీద ఏనాడు లేనటువంటి గొప్ప భేదమైనది ఇదేయైయున్నది, ఈనాడు భూమి మీదనున్నది. ఇతర కాలములలో ఉన్న భేదమైనది వారిని నిజమైన సజీవ దేవునియొద్ద నుండి పెరికివేసి, మరియు విగ్రహముల యొద్దకు వారిని నడిపించినది. ఈనాడు, అది సాధ్యమైతే ఏర్పరచబడినవారిని సహితము మోసపుచ్చేంత సమీపముగా ఉంటుందని, మత్తయి 24:24 లో యేసు చెప్పాడు. భేదమైనదాని గురించి మాట్లాడండి! ఓ, అది ఎంతో కుయుక్తిగలది. సాతానుడు ప్రజల మధ్యనున్నాడు, మరియు అటువంటి ఒక వేదపండితుడు, దైవజ్ఞానములో అటువంటి ఒక పండితుడు, ఆ వాక్యమును దాదాపు పరిపూర్ణముగా బోధించగలడు. యేసు అట్లు చెప్పాడు. అయితే కేవలం వాడిని గమనించండి, ఎక్కడో ఒక దగ్గర ఉంటాడు. ఇట్లంటాడు, "మంచిది, ఇప్పుడు, అది దీని కొరకు కాదు." ఓ, అవును, అది, దీని కొరకు కూడా, చూడండి, ఎందుకనగా అది అట్లున్నదని దేవుడే చెప్పాడు.

53 అది ఏమి చేసినదో చూడండి. అదే భేదమైనది నోవహు దినములపై దేవుని ఉగ్రతను తీసుకొని వచ్చినది, అప్పుడు దేవుడు తన ప్రవక్తను బయటకు పంపి మరియు ఒక మండుచున్న అగ్నివలె బోధించాడు, మారుమనస్సు పొందుటకై ప్రజలను పిలిచాడు, మరియు ఆ భేదమైనది మునిగిపోయినది. అప్పుడు సాతానుడు ఏమి చేశాడు? హాములో, నేరుగా వెంటబడి వచ్చాడు, మరియు మరలా దానిని విత్తడం మొదలుపెట్టాడు. అది ఖచ్చితంగా వాస్తవము.

54 ఆ తరువాత అరణ్యములోనుండి ఇశ్రాయేలు పిల్లలను బయటకు తెచ్చుటకు, గొప్ప ప్రవక్తయైన, మోషే వచ్చాడు. ఏమి జరిగినది? మోషే, దేవునియొక్క ఆ గొప్ప ప్రవక్త, సంపూర్ణ సత్యమును, నిర్ధారించబడిన సత్యమును వారియొద్దకు తీసుకొనివచ్చుచున్నాడు. అతడు దేవుడిని కలుసుకున్నాడు. అతడు ఆయనను కలుసుకున్నాడని దేవుడు ఋజువు చేసాడు. ఆ వెనుక ఆ ప్రజలు, ఆ యాజకులు

ఉన్నారు, మరియు వారు వారి మతములను, వారి ఆచారములను, వారి పద్ధతులను మరియు ప్రతిదానిని కలిగియున్నారు, కానీ మోషే వాక్యపు అనువాదముయొక్క నిర్ధారణగా నిలబడ్డాడు. దానిని మర్చిపోకండి! మోషే దేవుడు తన వాగ్దానమునకు ఇచ్చినటువంటి అనువాదమైయున్నాడు. ఆయన దానిని చేస్తాడని ఆయన చెప్పాడు; అతడు దేవునియొక్క అనువాదమైయున్నాడు.

55 ఏమి జరిగినది? సంఘము కొద్ది రోజుల క్రితమే, దాని పాదముల మీద ఐగుప్తులోనుండి బయలుదేరినది, మరి ఏమి జరిగినది? రెండవ కయీను అయినట్టి, బిలాములో, ఆ వ్యక్తిలో వానియొక్క భేదముతో సాతానుడు వెంటబడి వచ్చాడు, మరియు అతడు వారి మధ్య భేదమైనదానిని విత్తాడు. అది నిజమని మనకు తెలుసు. ఆ బిలాము, బిలాముయొక్క బోధ, ఏదనగా, "మనమందరము ఒక్కటే, మీరు సేవించు అదే దేవుడిని మేము కూడా సేవించుచున్నాము," ప్రాథమికంగా, అతడు చెప్పింది నిజమే, ఎందుకనగా దేవుడు అర్పించినట్టే అతడు ఒక అర్పణను అర్పించాడు; ఏడు బలిపీఠముల మీద ఏడు పొట్టేలను, ఏడు ఎద్దులను అర్పించాడు, మరియు అరణ్యములో సరిగ్గా మోషే చేసినంత పరిపూర్ణముగా అదే దేవునికి ప్రార్థన చేశాడు, సరిగ్గా అదే విధంగా చేశాడు. కానీ వారు ఒకటి కాదు! ఏమి జరగబోవుచున్నదో మనకు ముందుగా చూపించబడుచున్నది. అక్కడ, మరలా, కయీను... బిలాము అనే ఈ వ్యక్తిలో ప్రత్యక్షపరచబడ్డాడు. మరియు అక్కడ మోషే అనే వ్యక్తిలో దేవుడు ప్రత్యక్షపరచబడ్డాడు, ఒక మానవునిగుండా తన మాటలను అనువదిస్తూ, ఒక మానవునిగుండా, తననుతాను, తన వాగ్దానమును బయలుపరచుకొనుచున్నాడు. మరియు ఆ భేదమైనది పైకి లేచినది.

56 యూదా కాలములో కూడా అది అట్లే జరిగినది, అదిగో వాడు వానియొక్క భేదముతో అక్కడకి వచ్చాడు.

57 మరియు, ఆ ప్రజలు నమ్మినట్టి, ఈ పాపమును గుర్తుంచుకోండి, అదేదనగా, "మనమంతా ఒక్కటే, మనము ఒకే దేవుడిని ఆరాధిస్తున్నాము, మనమంతా ఒకే సంఘమునకు చెందవలసియున్నది, మనము ఒకే జనముగా ఉండవలసియున్నాము" అనునదైయున్నది, మరి ఆ పాపము విషయమై ఇశ్రాయేలు ఎన్నడూ క్షమించబడలేదు! యేసు తానే, ఇట్లు చెప్పాడు, "వారందరు మరణించారు!"

58 వారిలో ముగ్గురు తప్ప, అందరూ నశించిపోయారు. వారు వాగ్దానాన్ని నమ్మి మరియు దానిని హత్తుకున్నవారైయున్నారు. ఆ బలహీనుడు, "మనము దేశమును స్వాధీనపరచుకోలేము, మరియు అది మనకు చాలా పెద్ద విషయమైయున్నది," అంటూ మొదలగునవి చెప్పినప్పుడు, కాలేబు మరియు యెహోషువ ప్రజలను నిమ్మళపరచి, మరియు ఇట్లు చెప్పారు, "దానిని స్వాధీనపరచుకొనుటకు మన శక్తి చాలును, ఎందుకనగా దేవుడు దానిని మనకు వాగ్దానము చేశాడు! శత్రువు ఎవరన్నది నేను లెక్కచేయను!"

59 మరియు మనము కూడా ఇంకనూ దైవిక స్వస్థతను, పరిశుద్ధాత్మ బాప్తిస్మమును బోధించగలము, మరియు లోకపు సంగతులనుండి మనలను వేరుచేసుకొనుటకు ఇంకనూ దేవునియొక్క శక్తిని కలిగియుండగలము. దేవుడు

అట్లు చెప్పాడు! అపొస్తలుల కాలము ఎన్నడూ ఆగిపోలేదు, మరియు అది ఆగిపోదు, అది కొనసాగుతూనే ఉంటుంది.

60 కావున, భేదమైనదానిని విత్తునట్టి అదే పాత విత్తువాడిని మనము కనుగొన్నాము. మరియు గుర్తుంచుకోండి, ఆ పాపము ఎన్నడూ క్షమించబడలేదు. ఇప్పుడు, సహోదరుడా, అప్పుడది అసలు ఎన్నడూ క్షమించబడకపోతే, మరి అన్ని కాలములయొక్క ఆ——ఆ అసలైన విత్తనము కూడివస్తున్న ఇప్పటి సంగతి ఏమిటి?

61 బిలాము చేసిన ఈ ఘనకార్యమును గమనించండి, అది అలాగే కొనసాగుతూ వెళ్ళి, మరియు చిట్టచివరకు ఆ——ఆ ఇస్కరియోతు యూదా, మరియు యేసు రావడంలో ముగిసినది. అది ఏమిటి? యూదా మరియు యేసు సరిగ్గా ఖచ్చితంగా కయీను మరియు హేబెలుకు ప్రతిరూపములైయున్నారు. ఎట్లనగా, యూదా ఏ విధంగా భక్తిపరునిగా ఉన్నాడో, కయీను కూడా అంతే భక్తిపరుడైయున్నాడు. కయీను ఒక బలిపీఠమును కట్టాడు, అతడు ఒక అర్పణను అర్పించాడు, అతడు దేవుడిని ఆరాధించాడు, అట్లు చేయడంలో ఆ మరొక వ్యక్తి ఎంత యదార్థంగా ఉన్నాడో అతడు కూడా అంతే యదార్థంగా ఉన్నాడు. అయితే, మీరు చూడండి, వాక్యము ఏమైయున్నది అనే ప్రత్యక్షతను అతడు కలిగిలేడు. ఆదాము మరియు హవ్వ కొన్ని యాపిళ్ళను లేదా ఏవో పండ్లను తిన్నారని అతడు అనుకున్నాడు. మరియు కయీను...హేబెలు, ప్రత్యక్షత ద్వారా, అది తప్పనియు; వారిని బయటకు తీసుకొని వచ్చినది రక్తమేననియు ఎరిగియున్నాడు, మరియు అతడు ఒక గొర్రెపిల్లను అర్పించాడు. మరియు అతని అర్పణ సరియైనదని దేవుడు సాక్ష్యమిచ్చాడు. అప్పుడు ఇతడు అసూయపడి మరియు తన సహోదరుడిని చంపుటకు ప్రయత్నించాడు. మరియు అతని బల్యర్పణ మరణించిన ఆ బలిపీఠము మీదనే, ఆ గొర్రెపిల్ల మరణించిన ఆ బలిపీఠము మీదనే, ఇతడు తన సహోదరుడిని చంపినట్లుగా, అదే విధంగా ఇస్కరియోతు యూదా దేవునియొక్క బలిపీఠము మీద యేసును అప్పగించాడు, మరియు సరిగ్గా కయీను హేబెలును చంపినట్లే ఆయనను చంపాడు. ఎందుకనగా, కయీను భేదమైన విత్తనమైయున్నాడు.

62 మరియు ఆ ప్రకారమే బిలాము ఉన్నాడు, ఒక అద్దె ప్రవక్తయైయున్నాడు, మెరుగుగా ఎరిగియుండవలసిన ఒక వ్యక్తియైయున్నాడు. మరియు సూచనల ద్వారాను అద్భుతముల ద్వారాను, మరియు చివరికి ఒక కంచర గాడిద అన్యభాషలతో మాట్లాడుట ద్వారాను దేవుడు అతడిని హెచ్చరించాడు, మరి అయినను అతడు ఆ విధంగానే కొనసాగాడు. భేదమైనదానిని విత్తువాడిగా ఉండుటకే అతడు——అతడు పుట్టాడు.

63 మరియు ఎన్నడూ లేనంత ఎక్కువ భేదమైనదానితో ఈ కాలము నిండియుంటుందని యేసు ముందుగా చెప్పినట్లైతే, ఆయనను సంఘమునకు వెలుపల ఉంచినట్టి, నులివెచ్చనిదైన, ఈ లవొదికయ సంఘకాలము, అది ఆ విధంగా కాక వేరే ఏ విధంగానైనా ఎలా ఉండగలదు: భేదమైనది! నిశ్చయముగా, అది భేదమైనదే. అది ఆ కాలములోనే ముగిసిపోతుంది.

మరియు కల్వరి వద్ద అది మరలా కయీను మరియు హేబెలుయై యున్నారు.

64 ఇప్పుడు గమనించండి, వెంటనే, యేసు వెళ్ళిపోయిన వెంటనే,

పరలోకములోనికి వెళ్ళిన వెంటనే, పరిశుద్ధాత్మ వెనుకకు పంపబడినది. అది విత్తనమైయున్నది, గతరాత్రి మనము మాట్లాడుకున్నట్లు, వాక్యమునకు జీవమునిచ్చేదై-యున్నది. వాక్యమును పురిగొల్పేది అదేయైయున్నది. పురిగొల్పుట అనగా "జీవమునకు తెచ్చుట" అని అర్థము. నిజమైన పరిశుద్ధాత్మ కేవలం వాక్యమును అదేమైయున్నదో దాని జీవములోనికి తీసుకొనివస్తుంది. అది ఒక ఆచారమును జీవములోనికి తీసుకొనిరాదు, అది అట్లు చేయలేదు, ఎందుకనగా అది ఆచార సంబంధమైనది కానేకాదు. అది దేవుని వాక్యముయొక్క జీవమైయున్నది, ఎందుకనగా అది దేవుడైయున్నాడు. చూశారా? మరియు అది ఆ శరీరాన్ని పురిగొల్పుతుంది.

65 ఇప్పుడు గమనించండి, వారు చేసినట్లే ఉన్నది. పిదప, మరి బైబిలు గ్రంథము ఇట్లు చెప్పినది, మరియు——మరియు యోహాను తన పిల్లలతో మాట్లాడి మరియు ఇట్లన్నాడు, "చిన్న పిల్లలారా, లోకములోనికి రానైయున్న క్రీస్తువిరోధి గురించి మీరు విన్నారు గదా," ఇట్లన్నాడు, "మరది ఇదివరకే లోకములో ఉన్నది, మరియు అది అవిధేయులైనవారిలో క్రియచేయుచున్నది." ఇప్పుడు, అది పరిశుద్ధాత్మ వచ్చిన ముప్పై సంవత్సరాల తరువాత విషయమైయున్నది. నిజమైన విత్తనము, ఆ విత్తనమునకు నిజముగా జీవము-నిచ్చువాడైన, పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు, అప్పుడు ఇదిగో ఆ భేదమైనది మరలా లోపలికి వచ్చుటను మనము కనుగొంటాము. మరియు గమనించండి, అది అలాగే కొనసాగినది. అది...

66 అసలైన వాక్యము నిర్ధారించబడినది, ఆ పూర్వకాలపు ప్రవక్తలు వారు వెళ్తుండగా దేవునియొక్క వాక్యము సత్యమైయున్నదని నిర్ధారించారు. నైసియా సభను, లేదా ప్రీ-నైసియా సభ అనేదానిని ఎవరైనా చదివియుంటే, అక్కడున్న ఆ రోమీయుల గుంపు వీరిని లోపలికి తెచ్చి, మరియు ఆ సంఘము నుండి ఒక సంఘశాఖను తాయారు చేయగోరినప్పుడు జరిపినట్టి ఆ పదిహేను రోజుల రక్తసిక్తమైన రాజకీయాల గురించి తెలుస్తుంది. గొర్రె చర్మములు ధరించుకొని, ఆకులు తింటూ, ప్రవక్తలు లోపలికి వచ్చారు, మరియు ఆ వాక్యము కొరకు నిలబడ్డారు! అయితే అదేమీ చేసినది? అది కయీనువలె ఉండవలసియున్నది, అది హేబెలువలె ఉండవలసియున్నది, ఒకరు మరణించవలసియున్నది. నిశ్చయంగా, అది అట్లు జరిగినది. మరియు వాక్యము ప్రజల మధ్య దానియొక్క ప్రభావాన్ని కోల్పోయినది, మరియు వారందరు సత్యమైన వాక్యమును త్రోసివేసి మరియు ప్రారంభ క్యాథలిక్కు సంఘముయొక్క భేదమైన సిద్ధాంతాన్ని స్వీకరించారు. వారు ఒక పోపును చేర్చారు, వారు ఒక బిషప్పును చేర్చారు, వారు *దీనిని*, *దానిని*, ఆ *మరొకదానిని* చేర్చారు. వారు పేతురు యొక్కయు, మరియ యొక్కయు, మరియు——మరియు ఆ మిగతాదానంతటి యొక్కయు అసలైన నిజమైన అర్థమును తీసివేసారు; మరియు విగ్రహాలను తయారు చేశారు, మరియు క్రైస్తవ మతముగా పిలువబడే-దానిలో నుండి కేవలం ఒక అన్యుల పండుగను తయారు చేసారు. అది ఏమిటి? భేదమైన విత్తనమైయున్నది! మరియు సంస్థాగతం చేశారు, మొట్టమొదటి సారి భూమి మీద, ఒక సంఘమును సంస్థాగతం చేశారు. అది ఏమిటి? విత్తుటను ప్రారంభించిన ఆ భేదమైన విత్తనమైయున్నది, దానికి ఏదో ఒకటి కలపడము, తీసివేయడమైయున్నది.

67 శుక్రవారము మాంసము తినకూడదని, బైబిలు గ్రంథములో చెప్పబడినట్లు,

ఎవరైనా విన్నారా? ముంచుడు బాప్తిస్మమునకు బదులు, చిలకరింపు గురించి బైబిలు గ్రంథములో ఉన్నట్లు, ఎవరైనా విన్నారా? "మరియకు, వందనము" అని లేదా అటువంటి సంగతుల గురించి, ఎవరైనా విన్నారా? ఈ ప్రొటస్టెంట్లకు చెందిన ఈ చెత్తను కూడా, ఎవరైనా విన్నారా? పెనము పొయ్యిని జిడ్డుది అని వెక్కిరించలేదు. నిజమే! కేవలం, చిన్న విషయంలో దోషియైనవాడు విషయమంతటిలో కూడా దోషియే! దేవుడు ఒక సంస్థలో వ్యవహరించుటను గురించి ఎవరైనా విన్నారా? సంస్థాగతమైపోయి సజీవముగా ఉన్న ఒక్కదానిని నాకు చూపించండి. అవి వెనువెంటనే చనిపోయాయి, మరియు ఎన్నడూ తిరిగి లేవలేదు! అప్పుడు ఏదో ఒకటి జరుగుటకు సమయమైయున్నది, దేవుడు కదలుటకు సమయమైనది. అది ప్రజల మధ్యనున్న ప్రభావమును చంపివేసినది.

68 ఈనాడు అదే విషయము చేయబడినది. వారు ప్రభావమును చంపివేస్తారు, "ఓ, ఆ పరిశుద్ధ-గుండ్రాళ్ళ గుంపు, వారితో పెద్ద విషయమేమి లేదు" అని అంటారు. మరియు, ఎందుకు, అది భేదమైనదైయున్నది! వాక్యమును ముఖాముఖిగా కలుసుకొని మరియు అదేమిటో చూడండి, దేవుడు తన స్వంత వాక్యమును అనువదిస్తాడో లేదో చూడండి. దేవుడు ఈ రాళ్ళవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టించగల సమర్థుడు. ఆమేన్.

69 ఆ ఆదిమ క్రైస్తవులచేత వాక్యము స్థిరముగా నిర్ధారించబడినది, ప్రతిదాని నుండియు, మరియు వ్యాధుల నుండియు దేవుడు వారినెలా విడిపించాడో కదా, మరియు వారు ప్రవక్తలను కలిగియున్నారు, మరియు వారు భాషలతో మాట్లాడారు, అనువదించారు, మరియు ప్రతీసారి సత్యమైయున్నవని ఋజువు చేయబడిన వర్తమానాలను ఇచ్చారు. అయితే ఋజువు చేయబడిన ఆ వాక్యము ఎదుటనే, ప్రజలు దానిని తిరస్కరించారు, మరియు ఒక సంఘుశాఖను ఎన్నుకున్నారు. అదే అన్ని సంఘుసంస్థలకు తల్లియైయున్నది.

70 ఇప్పుడు ఆ రెండు కూడా పూర్తిగా పరిపక్వము చెందియున్నవి. అవి మరలా విత్తడం ప్రారంభించివి. అది చనిపోయినది, అయితే లూథర్ దినములలో అది మరలా మొలకెత్తినది, ఈ ఉదయం అల్పాహార సమయములో జరిగిన క్రితం వర్తమానమునుండి మనకు తెలిసినదాని ప్రకారమున్నది. అది లూథర్ దినములో మొలకెత్తినది. ఇప్పుడు వారు ఏమి చేశారు? ఆ గొప్ప వ్యక్తి చనిపోయిన వెంటనే, వారు ఒక సంఘుసంస్థను తయారు చేశారు.

71 అది మొలకెత్తినది. మరియు మరలా జాన్ వెస్లీ దినములలో, ఆ ఆంగ్లికన్లు, వారియొక్క నిత్య భద్రతలు అనువాటితో మరియు ప్రతిదానితో దానిని దాదాపుగా సార్వత్రికము అనేదానిలోకి వెళ్ళేంతగా దానిని కట్టివేశారు, మరియు ఏమి జరిగినది? దేవుడు జాన్ వెస్లీ అను పేరుగల ఒక వ్యక్తిని లేపి, మరియు దానంతటినీ చంపివేశాడు. మరియు అతడు, అతడు మరియు ఆస్బరీ మరియు వారు చనిపోయిన వెంటనే, ఏమి జరిగినది? వారు సంస్థను తయారు చేశారు, మరియు ఇప్పుడు మీరు అన్ని రకములైన మెథడిస్టులను కలిగియున్నారు. ఆ తరువాత ఒకరి వెంబడి ఒకరు వచ్చారు, అలెగ్జాండర్ క్యాంప్ బెల్, జాన్ స్మిత్, ఇంకా ఎందరో-వచ్చారు.

72 చివరిగా, దానంతటి నుండి బయటకు వచ్చుచు, పెంతెకొస్తు దూసుకొని వచ్చినది. అప్పుడేమి జరిగినది? వారు బాగానే కొనసాగారు, అయితే మిమ్మల్ని

ఆటంకపరచినది ఏది? మీరు ఏ మురికిలోనుండైతే బయటకు వచ్చారో సరిగ్గా తిరిగి దానిలోనికే వెళ్ళారు, సరిగ్గా మళ్ళీ అదే బురదలోనికి వెళ్ళారు, భేదమైనదానిలోనికి వెళ్ళారు, మరియు సంస్థలను తయారు చేయుటకు మీరు వాక్యముపై రాజీపడవలసివచ్చినది. మరియు దేవుడు ఏదైనా క్రొత్తదానిని మీయొద్దకు పంపిన ప్రతిసారి, మీరు దానిని స్వీకరించలేకున్నారు. అది వాస్తవము! మరలా భేదమైనది! మరియు, గమనించండి, గడిచిన దినమున నేను చెప్పినట్లుగా, ఈ వేరులోనుండి వచ్చిన ఆ మొదటి చిన్న పొట్టు, ఆకులలోనికి వచ్చి మరియు పైకి వెన్నులోనికి వస్తుంది, పిదప తిరిగి కాండములోనికి వెళ్ళి, మరియు బయటకు వస్తుంది. ఆ గోధుమయొక్క చిన్న పొట్టు దాదాపు గింజవలెనే అగుపిస్తుంది, మరియు అది అదేనని మనము అనుకుంటాం, అయితే మీరు దానిని తెరచినప్పుడు, అక్కడ అసలు ఎటువంటి గింజ ఉండదు. అది గింజ పెరుగుటకై కేవలం ఒక ఆధారంగా ఉండేది మాత్రమేయైయున్నది. మరియు అది కూడా చనిపోతుంది, మరియు ఆ జీవము దానిలో నుండి బయటకు వచ్చి మరియు గింజలోనికి వెళ్తుంది. గమనించండి, కావున విత్తిన సంఘాలను వారు ఏమని పిలిచారంటే...

73 ఈనాడు మనము ఇట్లు కనుగొంటాము, అదేమిటనగా మన నామకార్థ-సంఘాలు చివరికి మన పెంతెకొస్తువారు కూడా, మనము బయటకు వెళ్ళి, మనము తృప్తినొందలేక, మన స్వంత గుంపులను తయారు చేసుకున్నాము. అన్ని రకాల విషయాలు లేచాయి, మనము దీనిని కలిగియుండాలి, మనము దీనిని కలిగియుండాలి, మనము మరొక గుంపును కలిగియుండాలి. మరియు ఈ వ్యక్తి లేచి, ఇట్లన్నాడు, "ఆయన ఒక తెల్లని మేఘము మీద వచ్చుచున్నాడు." ఇంకొకరు ఇట్లంటారు, "ఆ-హ, ఆయన ఒక తెల్లని గుర్రం మీద వచ్చుచున్నాడు." "సరి, మనము రెండు గుంపులను తయారు చేద్దాము." చూడండి, అది ఏమిటి? భేదమైనదానిని విత్తుట! ఆయన వచ్చినప్పుడు, అది ఏ విధంగానైనా గాని, ఆయన వచ్చినప్పుడు ఆయన తన స్వంత వాక్యమును అనువదిస్తాడు. మనము ఆ సమయము వరకు వేచియుందాము. ఆ...దాని గురించి మాట్లాడుకుంటూ ఉంటే, మీరు కనీసం ఈ రోజుయొక్క వర్తమానమునైనా పొందుకోరు. ఎల్లప్పుడూ దేవుడు ఏమి చేయబోవుచున్నాడు, లేదా ఇదివరకే ఆయన ఏమి చేశాడు అనేదానిని చూపిస్తూ, మరియు ఇప్పుడు ఆయన ఏమి చేస్తున్నాడు అనేదానిని పట్టించుకోవడంలేదు. ఆ విధంగానే మనకు దానిలో భేదమైనవి వచ్చుచున్నవి.

74 ఇప్పుడు ఈనాడు మన సంఘములు, మన సంఘములన్నీ——అవన్నియు గాలిని విత్తి, మరియు సుడిగాలిని కోయుచున్నారని మనము గమనిస్తున్నాము. మనము ప్రార్థనా కూటములను కలిగియుండటంలేదు, మనమిదివరకు కలిగియుండే కూడికలను ఇప్పుడు కలిగిలేము. విషయం ఏమిటి? ప్రతీ విషయములోను మనము విలువలను దిగజార్చుకున్నాము. చూడండి, చివరకు మన పెంతెకొస్తు సంఘాలు కూడా, జుట్టు-కత్తిరించుకొనియున్న స్త్రీలతో నిండియున్నవి. ఇంతకుమునుపు అది అనుమతించబడేది కాదు. ముఖాలకు రంగులు పులుముకోవడం, గోళ్ళకు రంగులు వేసుకోవడం, అన్ని విధములైన కార్యములు ఉన్నాయి; రిక్కీలు మరియు మొదలగువారివలె...ఇక్కడ ఒక పురుషుడు ఉంటాడు; మూడు లేదా నాలుగు సార్లు పెండ్లి చేసుకొని, మరియు

సంఘు పెద్దలుగా ఉంటారు; ఓ, ఎటువంటి ఒక భేదమైనది! అది చెత్తయైయున్నది! వారు దానిని ఎలా చేస్తారు? దేవుడు తన సంఘములో అటువంటిదానిని కలిగియుండడు, అటువంటి దానిలోనికి వెళ్ళుటకు వారు ఒక సంఘసంస్థ వద్దకు వెళ్ళవలసియున్నది. ఎవరైనా దాని గురించి ఏదైనా చెప్పుటకు భయపడతారు, ఎందుకనగా వారు ఆ సంఘసంస్థలో నుండి గెంటివేయబడతారు. దేవునితో మరియు ఆయన వాక్యముతో తప్ప మరిదేనితోను సంబంధము లేకుండా, దాని విషయమై సత్యమును చెప్పే పురుష్యులను, దేవుడు మనకు దయచేయును గాక. ఖచ్చితంగా అదే మనకు అవసరమైయున్నది. మనము ఏమి చేశాము? భేదమైనదానిని విత్తాము. మనము గాలిని విత్తి, మరియు ఇప్పుడు మనము సుడిగాలిని కోయుచునాము.

75 ఇప్పుడు వారు కాల్చివేయబడుటకై సమకూర్చబడుచున్నారని గమనించండి. మీరు గమనించారా, యేసు ఇట్లు చెప్పాడు, "మొదట, వాటిని సమకూర్చండి, వాటిని కట్టకట్టండి, మరియు పిదప ఆ కట్టలన్నిటినీ ఒక్కటిగా కట్టండి, మరియు నేను వాటిని కాల్చివేస్తాను." మెథడిస్టు, బాప్టిస్టు, ప్రెస్బిటేరియను, లూథరను అని పిలువబడే చిన్న కట్టలు ఉన్నాయి, అవన్నియు ప్రపంచ సంఘసమైఖ్యలో సమకూర్చబడుచున్నాయి. అది ఏమిటి? "మొదట వాటిని సమకూర్చండి!" హల్లెలూయా! మీరు గమనించారా? ఆయన మొదట గురుగులను సమకూర్చుతాడు, వాటిని గోధుమల దగ్గరనుండి తీసివేస్తాడు, వాటిని వేరుచేస్తాడు: "వాటిని సమకూర్చి మరియు వాటిని కాల్చివేయుదును." ప్రజల మధ్యన భేదమైనదానిని విత్తినందుకు, వారు కలిగియున్న సంగతుల వలన---వారందరూ దేవునియొక్క న్యాయతీర్పులతో కాల్చివేయబడనైయున్నారు, పైకి భక్తిగలవారివలె ఉండియు, దాని శక్తిని ఆశ్రయించనివారైయుంటారు, దేవునియొక్క వాక్యములో చేర్చడానికి ప్రయత్నిస్తూ, కేవలం ఎవరో జొప్పించిన ఏదో ఒక సిద్ధాంతముయొక్క, ఏవో కొన్ని మతాచారములకు కట్టుబడియుండటం కోసం, వాక్యమును నిరాకరిస్తూ ఉంటారు. అది పనిచేయదు. అది భేదమైనదైయున్నది.

76 ఎంతో కాలం క్రితం ఉన్నట్టి, ఆమోసు అనబడే, ఆ గొప్ప ప్రవక్తవలె, నేను ఈనాడు కేక వేస్తున్నాను, అతడు ఆ పట్టణములోనికి వచ్చినప్పుడు, అతడు ఇట్లన్నాడు, "నేను ఒక ప్రవక్తను కాను, ఒక ప్రవక్తయొక్క కుమారుడిని కూడా కాను. అయితే సింహము గర్జించగా, భయపడనివాడెవడు?" అతడు ఇట్లన్నాడు, "దేవుడు ఆజ్ఞ ఇచ్చినప్పుడు, ప్రవచింపకుండువాడెవడు?" ఆ తరమును న్యాయతీర్పు తాకబోవుచున్నదని అతడు ముందుగానే చెప్పాడు, ఇట్లన్నాడు, "మీరు ఏ దేవుడినైతే సేవిస్తున్నారని చెప్పుకొనుచున్నారో అదే దేవుడు మిమ్మల్ని నశింపజేస్తాడు."

77 ఇది టేపులో ఉన్నది, మీరు దీనిని వినండి, మరియు మీరు గుర్తుంచుకోండి. అదే దేవుడు---ఇప్పుడు ప్రపంచ సంఘసమైఖ్య అనే ఈ—ఈ గొప్ప పెద్ద కోతను సమకూర్చుచున్న ఈ ప్రజలు, మరి మీరు కూడా అందులోనికి వెళ్ళవలసియుంటుంది. మీరు దానికి వెలుపల ఉండలేరు. మీరు వ్యక్తిగతంగా దానినుండి బయటకు వస్తారు, లేదంటే మీరు దానిలోనికి వెళ్తారు. మధ్యలో ఉండే ఎటువంటి రంగములు ఉండవు. అది మృగముయొక్క ముద్రగా ఉంటుంది. ఆ

ముద్ర గలవాడు తప్ప, లేదా ఆ భేదమైనదానిని గలవాడు తప్ప, ఏ మనుష్యుడును క్రయ విక్రయము చేయలేడు. ఇప్పుడు దానికి వెలుపట ఉండండి! దానినుండి బయటకు రండి! దానినుండి పారిపోండి! దానికి దూరంగా ఉండండి! వారు సేవిస్తున్నామని చెప్పుకొనుచున్న అదే దేవుడు వారిని నాశనము చేస్తాడు. ప్రేమగల గొప్ప దేవుడు...

ఇట్లంటారు, “మంచిది, మనమంతా ఒక్కటిగా ఉండాలని యేసు ప్రార్థించాడు.”

78 పిదప ఆయన ఈ విధంగా కూడా అన్నాడు, “మీరు ఎట్లు కూడి నడుతురు, సమ్మతింపకుండ ఇద్దరు, ఎట్లు కూడి నడుతురు?” ఆయన మరియు తండ్రి ఏకమైయున్నలాగున “ఏకమైయ్యుండుట” అని ఆయన చెప్పాడు. మరి తండ్రి వాక్యమైయున్నాడు, మరియు ఆయన ప్రత్యక్షపరచబడిన వాక్యమైయున్నాడు. ఆయన తండ్రితో “ఏకమైయున్నాడు,” ఎందుకనగా ఆయన దేవుని వాగ్దాన వాక్యముయొక్క నెరవేర్పుయైయున్నాడు. మరియు ఈ దినములోనైనా, లేదా ఏ దినములోనైనా అది ఆ విధంగానే ఉన్నది. అవును, అయ్యా. దేవుడు ఒక్కడే. మనము ఒక్కటైయ్యుండాలని ఆయన కోరుచున్నాడు.

79 మీరు కన్యక జన్మను నిరాకరిస్తుండగా, మరియు మీరు, దైవీక స్వస్థతను నిరాకరిస్తుండగా, మరియు మీరు, వారు, వారందరూ అటువంటి ఒక గందరగోళంలో ఉండగా, మీరు ఒక్కటిగా ఎలా ఉండగలరు? వారిలో కొందరు కనీసం అసలు దేవుడినే నమ్మరు, ఆయన దేవుని కుమారుడని నమ్ముతారు; ఆయన దేవుని కుమారుడని పిలువబడుచున్న, యోసేపు కుమారుడని నమ్ముతారు. నిజము. లూథరన్లకు కవల సహోదరులైన జ్వింగ్లీలు, దానిని నమ్ముతారు, ఆయన ఖచ్చితంగా ఒక మంచి వ్యక్తి మాత్రమేనని నమ్ముతారు. క్రిస్టియన్ సైన్సువారు ఆయన ఒక ప్రవక్తయని, కేవలం ఒక సాధారణమైన మానవుడని, ఆయన దైవము కాడని చెప్పారు. ఏంటి, ఆయన దైవము కాకపోతే, ఆయన ప్రపంచము ఎన్నడూ కలిగిలేనటువంటి అత్యంత పెద్ద మోసగాడన్నట్లే. ఆయన దేవుడు కాకపోతే ఆయన మరేమియు కాదు. ఆయన దైవమైయున్నాడు! ఆయన, దైవత్వము తానే, మన మధ్యన, దేవుని కుమారుడు అనే వ్యక్తిలో శరీరధారియగుటయై యున్నాడు. నిశ్చయంగా, ఆయన అదేయైయున్నాడు.

80 ఇప్పుడు భేదమైనది వచ్చియుండుటను మనము చూస్తున్నాము. అది ఇక్కడున్నదని మనకు తెలుసు, ఎవరును దానిని నిరాకరించలేరు. ఓ, మై! కేవలం గమనించండి. దేవుడిని సేవిస్తున్నామని చెప్పుకొనుచున్న ఆ గుంపును ఆయన నాశనము చేస్తాడు. మీరు దానిని గమనించండి.

81 దేవుడు తన విత్తన్నాని విత్తాడు. నేను ముగించుచున్నాను, ఎందుకనగా ప్రార్థనా వరుసను ప్రారంభించుటకు సమయమైనది. దేవుడు తన విత్తనాన్ని విత్తియున్నాడు, మరియు ఆయనయొక్క విత్తనం క్రీస్తేయైయున్నాడు. ప్రభువు చిత్తమైతే, దానిమీద, అనగా దేవుడు ఎక్కడ తన నామమును ఉంచుటకు నిర్ణయించుకున్నాడు అనేదాని మీద, కొన్ని రాత్రులలో నేను బోధించబోవుచున్నాను, బహుశా నాకు కొద్దిగా ఎక్కువ సమయము ఉండేటటువంటి ఒక అల్పాహార సమయములో కావచ్చును. చూడండి, ఆయన మాత్రమే తప్పించుకొను మార్గమైయున్నాడు. ఆయన మాత్రమే అసలైన

సర్వాధిపతియైయున్నాడు. ఆయన మాత్రమే నిజమైన దేవుడైయున్నాడు, ఆయన తప్ప మరెవరునూ లేరు. “నేను దేవుడను, నేను మాత్రమే దేవుడను,” అని ఆయన అన్నాడు. యేసు ఇట్లన్నాడు, “ఇదియే ఆజ్ఞ: ఓ ఇశ్రాయేలు, వినుము, నేనే మీ ప్రభువైన దేవుడను, ఒకే ఒక్క దేవుడను. నేనే ఆయనను. ఎందుకని మీరు వేరొకని కొరకు ఎదురుచూస్తున్నారు? వేరొకడు వచ్చును...నేను నా తండ్రి నామమున వచ్చియున్నాను, మరియు మీరు నన్ను స్వీకరించలేదు. అయితే వేరొకడు వాని స్వంత నామమున వచ్చును, మరియు మీరు వానిని స్వీకరిస్తారు.” మరియు నైసియా వద్ద వారు దానిని చేశారు.

“నీవు ఒక క్రైస్తవుడవా?”

“నేను బాప్టిస్టును.”

“నీవు ఒక క్రైస్తవుడవా?”

“నేను పెంతెకొస్తువాడను.”

“నీవు ఒక క్రైస్తవుడవా?”

“నేను మెథడిస్టును,” మరొక పేరు.

82 కానీ “యేసుక్రీస్తు” అనే ఆ నామము విషయానికి వచ్చినప్పుడు మాత్రం, వారు దానినుండి వారికి సాధ్యమైనంత దూరముగా వెళ్ళిపోతారు, వారు దానితో ఎటువంటి సంబంధమును కలిగియుండగోరరు, ఏలయనగా ఆయన వాక్యమైయున్నాడు మరియు వాక్యము దానినదే తెలియజేసుకుంటుంది. గమనించండి, తప్పించుకొనుటకుగల ఒకే ఒక్క మార్గము! ఆయనే షారోను పుష్పమైయున్నాడు, ఆయన అదేనని బైబిలు గ్రంథము చెప్పినది. దేవుని గురించి (బైబిలు గ్రంథములో ఉన్న) ప్రతీ బిరుదు యేసుక్రీస్తుకు చెందుతుంది. ఆయనే అల్ఫా, ఓమెగ అయ్యున్నాడు, ఆదియు మరియు అంతమునైయున్నాడు; ఆయన ఉండినవాడు, ఉన్నవాడు; రాబోవువాడునైయున్నాడు, దావీదుయొక్క వేరును చిగురునైయున్నాడు, దావీదుయొక్క వేరు మరియు చిగురు రెండును అయ్యున్నాడు; ఉదయ నక్షత్రము, షారోను పుష్పము, లోయలోని పద్మమునైయున్నాడు, అల్ఫా, ఓమెగ, తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ, అన్నీ యేసుక్రీస్తులోనే! ఆయన మన మధ్య నివసించుటకు శరీరధారిగా చేయబడిన యెహోవా దేవునియొక్క సంపూర్ణ కార్యరూపణయైయున్నాడు. ఖచ్చితంగా ఆయన అదేయైయున్నాడు.

83 ఆయనే షారోను పుష్పమైయున్నాడు. షారోను పుష్పముతో వారేమి చేశారు? దాని నుండి పరిమళతైలమును పొందుటకు, వారు దానిని పిండారు, దానిని నలుగగొట్టారు. ఒక రోజా పువ్వు నుండి పరిమళతైలము తీయబడుటకు ఆ అందమైన రోజా పిండబడవలసియుంటుంది. మరది ఒక అందమైన జీవితమైయున్నది, దానివలె జీవించబడిన ఒక జీవితం ఎన్నడునూ లేదు, కానీ అది కల్వరిపైన పిండబడవలసివచ్చినది.

84 చూడండి, వారు షారోను పుష్పముయొక్క ఆ—ఆ అభిషేక తైలమును తీసుకొని మరియు దానిని అహరోనుపై పోసారు, పరిశుద్ధ స్థలములో, పరిశుద్ధమైన తెరలోపలనున్న దేవుని యెదుటకు వెళ్ళడానికి, అతడు దానితో అభిషేకించబడవలసి యున్నాడు. ప్రతి సంవత్సరము కరుణాపీఠముపై

ప్రోక్షించుటకు లోపలికి వెళ్ళడానికి, అతడు షారోను పుష్పముతో అభిషేకించబడవలసి యున్నాడు. మరియు ప్రభువునకు ఒక ఇంపైన-సువాసనగా ఉండుటకు, ఆ అభిషేకము అతని మీద ఉండవలసియున్నది, అతనిపై గొర్రెపిల్ల రక్తము కూడా ప్రోక్షించబడిన తరువాత, అతని యెదుట గొర్రెపిల్ల రక్తము పట్టుకొని వెళ్ళవలసియున్నాడు. అతని వస్త్రముల చుట్టూ దానిమ్మలు మరియు గంటలు ఉంటాయి, అతడు "యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అని చెప్తూ, ఒక నిర్దిష్టమైన విధానములో అడుగులు వేసుకుంటూ వెళ్ళవలసియున్నాడు.

85 గమనించండి, ఆ షారోను పుష్పము, ఆ ఇంపైన-సువాసన, తన ప్రజల మీదనున్న ఆ అభిషేకము ఆయనేయైయున్నాడు. ఆ షారోను పుష్పముతో, అనగా ఆ వాక్యముతో అభిషేకించబడియుంటేనే తప్ప, ఏ ఆచారముతోను, వేరే ఏ విషయముతోను మీరు ఆయన యెదుటకు రాలేరు. ఆయన లోయలోని పద్మము కూడా అయ్యున్నాడు.

86 ఇప్పుడు, నల్లమందు మీకెలా లభిస్తుంది? మీరు ఒక పద్మమును తీసుకొని మరియు దానిని పిండినప్పుడు, మీకు నల్లమందు వస్తుంది. వైద్యులు వారి ప్రయోగశాలలలో దానిని ఉపయోగిస్తారు. నరముల ఉద్రిక్తత కలిగియుండి మరియు ఒత్తిడిలో ఉన్న ఒక పురుషుని తీసుకోండి, లేదా ఒక స్త్రీని తీసుకోండి, ఆమె పిచ్చిదైపోతుందేమో అన్నట్లుగా ఆమెకు అనిపిస్తుంది, ఆమె కేకలు వేస్తూ నేలమీద నడుస్తూ ఉండవచ్చును, ఆమె విపరీతమైన భావోద్వేగముతో నిండియుండవచ్చును, ఒక వైద్యుడు పద్మము నుండి తీయబడిన తనయొక్క నల్లమందులో కొంచెం తీసుకొని మరియు దానిని ఆమె లేదా అతనియొక్క చేతిలోనికో లేదా ఎక్కడో ఒక నరములోనికో పంపిస్తాడు, మరియు వారు నిమ్మళమవుతారు. కొద్ది సేపటి వరకు అదంతా సద్దుమణిగియుంటుంది. కానీ ఆ నల్లమందు ప్రభావము విరిగిపోయిన వెంటనే, వారు మరలా అలాగే అవుతారు, ముందున్నదాని కంటే దారుణంగా అవుతారు.

87 అయితే నేను మీకు చెప్తున్నాను, స్నేహితులారా, నేను ఎరిగినటువంటి లోయలోని పద్మమునుండి తీయబడిన ఆ అసలైన నల్లమందుకు అది కేవలం ఒక మాదిరి మాత్రమే. ఆయనే ఆ లోయలోని పద్మమైయున్నాడు. కల్వరిలో ఆయన పిండబడ్డాడు. మన అతిక్రమ క్రియలనుబట్టి ఆయన గాయపరచబడెను, ఆయన పొందిన దెబ్బలచేత మనము స్వస్థత పొందియున్నాము. దానిలో, ఆ పువ్వులు పిండబడుటనుండి పొందుకొనుచున్నాము, ఆయన ఒక పువ్వుయైయున్నాడు. వికసించినటువంటి అత్యంత గొప్ప పువ్వుయైయున్న ఈ లోయలోని పద్మము, మరియు ఈ గొప్ప షారోను పుష్పము, ఆయనేయైయున్నాడు. ఇప్పుడు ఈ రాత్రి, ఆయన ఆకాశానికి భూమికి మధ్యన వ్రేలాడుచున్నాడని, నేను నమ్ముచున్నాను, లేదా ఆ సమయములో, లోకముయొక్క పాపమును తీసివేయడానికి మరియు——మరియు లోకమునకు స్వస్థతను తిరిగి తీసుకొనిరావడానికి, ఆయన వ్రేలాడియున్నాడు. మరియు ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడని బైబిలు గ్రంథము చెప్పినది.

88 స్నేహితుడా, ఆయనకు ఒక——ఒక మాదిరిగానున్న మోషేతో, అరణ్యములో దేవుడు, ఒక ఇత్తడి సర్పమును పైకెత్తమని చెప్పాడు. మరియు ఇత్తడి, పాపము

తీర్పు తీర్చబడియున్నదనుటకు సాదృశ్యముగా ఉన్నది, సర్పము, ఆ ఇత్తడి సర్పము "పాపము ఇదివరకే తీర్పు తీర్చబడినది" అనుటకు సాదృశ్యముగా ఉన్నది. ఎందుకంటే, ఇత్తడి "దైవికమైన తీర్పు" అయ్యియున్నది, ఎక్కడైతే బలులు అర్పించబడతాయో అటువంటి ఇత్తడి బలిపీఠమువలెనున్నది. మరియు ఏలీయా కూడా పైకి చూసి మరియు ఆకాశము ఇత్తడివలెనున్నదని అతడు చెప్పాడు, దేవునియొద్ద నుండి పడిపోయినట్టి అవిశ్వాసముగల ఒక దేశముపై దైవికమైన తీర్పుయైయున్నది. ఇత్తడి తీర్పుకు, దైవికమైన తీర్పుకు సాదృశ్యముగా ఉన్నది. మరియు పాపము ఇదివరకే తీర్పు తీర్చబడినది అనుటకు సర్పము ఒక సాదృశ్యముగా ఉన్నది; మరియు యేసే మన కొరకు పాపముగా చేయబడిన ఆ సర్పమైయున్నాడు, మరియు దేవునియొక్క న్యాయతీర్పులను తన మీదకు తీసుకున్నాడు. మన అతిక్రమ క్రియలనుబట్టి ఆయన గాయపరచబడ్డాడు, మన దోషములను బట్టి నలుగగొట్టబడ్డాడు, మన సమాధానార్థమైన శిక్ష ఆయన మీద పడినది, మరియు ఆయన పొందిన దెబ్బలచేత మనము స్వస్థత పొందియున్నాము.

89 ఓ, ఈ రాత్రి, నీ కొరకు, దేవుడు ఆయనయొక్క పెట్టెనిండా నల్లమందును కలిగియున్నాడు. క్రైస్తవ స్నేహితుడా, నీవు వ్యాధితో మరియు బాధతోనున్నావు. ఓ, నీవు అలసిపోయావు, అది నీకెంతో కష్టముగా ఉన్నది. నీవు ఇక ఎంతోసేపు దానిని భరించలేవు, మనము జీవిస్తున్న ఈ ఆధునిక దినములో నీవు పిచ్చివాడివి అయిపోతావు.

90 వారు "ప్రపంచమంతటినీ సంపూర్ణముగా తమ ఆదిపత్యములోకి తీసుకుంటారని" 55 లో, ఆ—ఆ రష్యా చేసిన ప్రకటన గురించి, లైఫ్ లైన్ వారు ఈ రాత్రి చెప్పుటను మీరు విన్నారా? అది సంభవించడానికి ముందు, ఎత్తబడుట జరుగవలసియున్నది. కావున స్నేహితుడా, అది ఎంత సమీపముగా ఉన్నది? అది సరిగ్గా ఇక్కడే సమీపమున ఉన్నది.

91 ఈ రాత్రి నీ హృదయమంతటితో ఆయనను వెదకవా? ఆయనే లోయలోని పద్మమైయున్నాడు, మరియు ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు. తీర్పు తీర్చబడిన ఆ పాపపు గురుతును మోషే పైకెత్తినట్లే, ఆయన తన ప్రజల మధ్యన, తననుతాను పైకెత్తుకొనుటకు ఈ రాత్రి ఆయన ఇక్కడున్నాడు. మరియు పాపము మాత్రమే కాదు గాని, వ్యాధి విషయములో కూడాయైయున్నది. గుర్తుంచుకోండి, యేసు ఇట్లన్నాడు, "మోషే ఇత్తడి సర్పమును పైకెత్తినట్లే, మనుష్యకుమారుడు పైకెత్తబడవలసియున్నది." మోషే దేనికొరకు దానిని పైకెత్తాడు? పాపము, అవిశ్వాసము, మరియు వ్యాధి కొరకైయున్నది. యేసు కూడా, పాపము, వ్యాధి, మరియు అవిశ్వాసము నిమిత్తము, పైకెత్తబడ్డాడు. ఆయన అదేయైయున్నాడు.

92 ఇప్పుడు, ఈ రాత్రి, ఈ గొప్ప భేదమైనదానిని మనము కలిగియున్న ఈ దినముల విషయమై, లూకా సువార్తలో యేసుక్రీస్తు ఇట్లు వాగ్దానము చేశాడు, అదేమిటనగా ప్రభువు రాకడకు ముందున్న...దినములలో, సొదొమ దినములలో జరిగినట్లుగా ఉంటుంది, మరియు మనుష్యకుమారుడు తన్నుతాను బయలుపరచుకొనునప్పుడు, దిగువున అక్కడ అబ్రాహామునకు మనుష్యకుమారుడు తననుతాను బయలుపరచుకున్న రీతిగా ఉంటుంది;

ఎలోహీం, దేవుడు, ప్రజల మధ్య శరీరధారియై, మరియు అక్కడ అబ్రాహాముతో నివసించి మరియు అతనికి కనుబరచుకొని, (ఆయన వెనుకాల) గుడారములో కూర్చొనియున్న శారా ఏమి ఆలోచిస్తున్నదో చెప్పియున్నాడు, ఆయన దానిని చూడనేలేదు. ఆమె ఎవరన్నది చెప్పాడు...మరియు "శారా," అని ఆమెను పేరు పెట్టి పిలిచాడు. "అబ్రాహాము," అతడు బయలుదేరినప్పుడు ఉన్నట్టి, అబ్రాము అను అతని——అతని పేరుతో కాదు గాని, అబ్రాహాము అని పిలిచాడు. శారయి, శా-రా-యి కాదు; కానీ శా-రా, "నీ భార్యయైన శారా, ఎక్కడ?"

అతడు ఇట్లన్నాడు, "నీ వెనుకనున్న గుడారములో ఉన్నది."

93 "జీవ కాలమున నేను నిన్ను దర్శించబోవుచున్నాను," అని ఆయన అన్నాడు. మరియు ఆమె నవ్వినది. ఆయన ఇట్లడిగాడు, "ఆమె ఎందుకు నవ్వినది?"

94 ఇప్పుడు, యేసు ఇట్లు చెప్పాడు, "సరిగ్గా ఈ భేదమైనది సమకూర్చబడి కాల్చివేయబడుటకుముందు, తాను అప్పుడు ప్రత్యక్షపరచుకున్న అదే విధానములో మనుష్యకుమారుడు తననుతాను ప్రత్యక్షపరచుకుంటాడు." మరియు అదే...అది ఏమిటి? అది యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడని, తాజాగా, మీ ఎదుట, పైకెత్తబడుటయైయున్నది. దానిని మీరు నమ్ముతున్నారా? అలాగైతే ప్రార్థించుకొనుటకు మనం తలలు వంచుకుందాం.

95 ప్రియమైన దేవా, మేము నిన్ను ప్రేమిస్తున్నాము. ప్రభువా, మాకు నీ వాక్యము ఎంతో——ఎంతో సంతృప్తికరమైనది. మేము దానిని ఎంతగానో ప్రేమిస్తున్నాము! ప్రభువా, మేము దాని ద్వారానే బ్రతుకుచున్నాము. మా సామర్థ్యము ఎన్నడూ సరిపోనిదిగా ఉన్నది. ప్రభువా, మేము, అనగా దేవుని కుమారునియొక్క రక్తముచేత-కొనబడిన సహోదరీ సహోదరలము, నీ రక్తముచేత కొనబడిన మేము, ఈ విధంగా కూడివచ్చినప్పుడు, మేము నీ బల్ల వద్ద కూర్చొని, నీ వాక్యము చుట్టూ చేరి, ఆశీర్వాదములను ఆనందించుటకు ఎంతగానో ఇష్టపడతాము. మరియు ఈ రాత్రి మేము ఇక్కడికి వచ్చియున్నాము, ప్రభువా, ఈ రాత్రులను రోగుల కొరకు ప్రార్థించుటకై మేము సమర్పించియున్నాము. మరియు లేఖనాల ప్రకారముగా, "నీవు పొందిన దెబ్బలచేత మేము స్వస్థత పొందియున్నాము" అని నీవు చెప్పావు. అలాగైతే ప్రార్థన చేయవలసిన అవసరము లేదు (కేవలం మా పాపములు ఒప్పుకుంటే చాలు), ఏలయనగా నీవు పొందిన దెబ్బలచేత మేము (భూతకాలము) స్వస్థత పొందియున్నాము. ఓ, ఎటువంటి రక్షణ దినము! ఇమ్మానుయేలు ద్వారా చేయబడిన ఎటువంటి ఒక వాగ్దానము! అది నిశ్చయముగా సత్యమైయున్నది.

96 నీవు ఇట్లు చెప్పావు, "కొంతకాలమైన తరువాత, లోకము నన్ను మరి ఎన్నడును చూడదు, అయినను మీరు నన్ను చూతురు, ఎందుకనగా నేను" ("నేను" అనే వ్యక్తిగత సర్వనామము) "నేను మీతోను, మీలోను, యుగసమాప్తివరకు ఉందును." మరియు యుగాసమాప్తియందు, ఈ గొప్ప ముగింపులో, సరిగ్గా అది సంభవించడానికిముందు, సొదొమలో అగ్నికురిసి మరియు అన్య ప్రపంచాన్ని దహించివేయకముందు జరిగినట్లే జరుగుతుందని నీవు చెప్పావు, సరిగ్గా సొదొమ వద్ద అది జరిగినట్లే మరలా మనుష్యకుమారుని యొక్క ప్రత్యక్షత వస్తుందని చెప్పావు. తండ్రీ, ప్రజలు దానిని తప్పిపోకుందురు గాక.

97 మరియు దేవా, ఒక చిన్న మొరటువానిగా, నేను ప్రార్థిస్తున్నాను, ఉత్సాహభరితముగా చెప్పుటకు ప్రయత్నిస్తూ, (నేను తప్పుగా మాట్లాడియుంటే, నన్ను క్షమించండి). ప్రభువా, నేను వారిని ప్రేమిస్తున్నాను. వారు దానిని తప్పిపోకూడదని నేను—నేను ప్రార్థిస్తున్నాను. ప్రభువా, గొప్ప రాత్రులలో ఒకదానిగా దీనిని ఉండనివ్వుము. ప్రభువా, ప్రతి వ్యాధిగ్రస్తుడు, బాధతోనున్నవాడు, గ్రుడ్డివాడు, ఇంకా ఎటువంటివారు ఇక్కడున్నపటికినీ, ఈ రాత్రి వారు స్వస్థపరచబడుదురు గాక. ప్రతి పాపి రక్షించబడును గాక. వారొక అవిశ్వాసిగా ఉన్నయెడల, ఇప్పుడే వారి హృదయాలలో, మరి ఈ క్షణములోనే వారు క్రీస్తును స్వీకరించుదురు గాక. తండ్రీ, దానిని అనుగ్రహించండి. అదంతా నీ చేతులలోనే ఉన్నది. నీవు మా మధ్యకు వచ్చుటను చూచుటకై, మమ్మల్ని మేము నీకు అప్పగించుకొనుచున్నాము.

98 మరియు పరిశుద్ధ యోహాను 14:12లో, నీవు ఇట్లన్నావు "నేను చేయు క్రియలు, నాయందు విశ్వాసముంచువాడును చేయును." నిన్ను నీవు ప్రజలకు తెలియపరచుకున్నావని మేమెంతగానో ఎరిగియున్నాము, ఏలయనగా జన్మిస్తావని మోషే చెప్పిన ఆ ప్రవక్తవు నీవేయైయున్నావు. వందల సంవత్సరాలుగా వారికి ప్రవక్తలు లేరు, ప్రతిచోట భేదమైనది ఉండియున్నది, మరి అయినను దేవుని వాక్యము నెరవేరవలసియున్నది; కావున వాక్యము శరీరధారియైనది, మరియు భేదమైనది కూడా అలాగే అయినది. మరియు, తండ్రీ, మరలా ఈనాడు మేము దానిని చూస్తున్నాము, ఆ భేదమైనది ఒక పెద్ద కట్టగా మారుచున్నది; మరియు వాక్యము కూడా ఆ విధంగానే వచ్చుటను మేము చూస్తున్నాము. తండ్రీ, ఈ రాత్రి మమ్మల్ని దీవించండి. నీ వాక్యముతో, మమ్మల్ని మేము నీకు అప్పగించుకొనుచున్నాము. మేము ఏమి చేయవలెనని నీవు కోరుచున్నావో, ప్రభువా, దానిని మాతో చేపించుము. యేసు నామములో. ఆమేన్.

99 [ఒక సహోదరి వేరొక భాషలో మాట్లాడుచున్నది. టేపులో ఖాళీ ఉన్నది—సంపా.] ఆయన ఏమి చెప్పాడో మనకు తెలియదు. ఆయన మనకు దేనినో చెప్పాలని కోరుచుండవచ్చును, కావున ఒక్క క్షణము ఎంతో భయభక్తులతో ఉండండి. [టేపులో ఖాళీ ఉన్నది. ఒక సహోదరుడు అనువాదమును ఇస్తున్నాడు.]

100 ఆమేన్. మీరు ఎన్నడైనా చదివారా...? [టేపులో ఖాళీ ఉన్నది—సంపా.]... శత్రువు వచ్చి, మరియు వారందరూ ఏకమగుటను గూర్చిన లేఖనమును మీరు చదివారా, మరియు వారు...ఆ శత్రువు ఎంతో గొప్ప సైన్యముగా ఉండెను. మరియు దేవుని ఆత్మ ఒక మనుష్యుని మీదికి వచ్చి, మరియు అతనితో చెప్పగా, మరియు అతడు ప్రవచించి, మరియు ఎక్కడికి వెళ్ళి వేచియుండవలెనో చెప్పాడు, మరియు వారు తమ శత్రువును నాశనము చేశారు. అదిగో అది మరలా జరుగుచున్నది. మీరు మీ శత్రువును నాశనము చేయగల చోటు అదేయైయున్నది, చూడండి, దేవునియొక్క బాహువును తీసుకోండి. దేవునియొక్క బాహువు క్రీస్తే, అవును, వాక్యమేయైయున్నది, కాబట్టి ఈ రాత్రి మనము ప్రార్థనా వరుసను పిలుస్తుండగా దానిని మీ హృదయములలోనికి తీసుకోండి.

101 నేను నమ్ముచున్నాను...ఈ రోజు బిల్లీ మరలా ప్రార్థనా కార్డులను ఇచ్చాడా? B, B లు, మనము B, ఎనభై-ఐదును తీసుకుందాము. గత రాత్రి, గత రాత్రి మనము పదిహేను తీసుకున్నాము. సాధారణంగా మనము ఒక రాత్రికి పదిహేను

తీసుకోవడానికి ప్రయత్నిస్తాము. మరి పిదప మీ కార్డులను పట్టుకొనియుండండి, ఇప్పుడు, మేము వాటిని తీసుకుంటాము. పదిహేనువరకు మనము ప్రయత్నం చేద్దాము. ఎనభై-ఐదు. బ్రెన్హామ్ లో వలె, B, మీకు తెలుసు కదా. B, ఎనభై-ఐదు నుండి వంద వరకు. మరియు మనము...మనము చూద్దాము, B, ఎనభై-ఐదు ఎవరి దగరున్నది? మీ చేతిని పైకెత్తండి. నిశ్చయంగా నీవేనా...ఓ, వెనకాల, మంచిది, ఎనభై-ఐదు పైకి రండి.

102 ఇప్పుడు, నా కుమారుడు...ఇది ఎలా జరిగించబడుతుందో ఎరుగని, కొందరు క్రొత్తవారు ఇక్కడ ఉండవచ్చును గనుక చెప్పుచున్నాను. నా కుమారుడు ఇక్కడికి వస్తాడు, లేదా ఎవరో ఒకరు వస్తారు; ఒకవేళ అతనికి రావడం కుదరనియెడల, సహోదరుడు బార్డర్స్ అయినా, ఇంకెవరైనా వస్తారు. ఎవరో ఒకరు ఇక్కడకు వచ్చి, మరియు ఈ వందల కొలదిగా ఉన్న, ఈ కార్డులను తీసుకుంటాడు, మరియు ప్రజలయెదుట నిలబడియుండగా మరి వాటిని కలిపివేస్తాడు. కావున దానివలన అతడు మీకు ఒక కార్డును ఇచ్చినప్పుడు, మీరు ఇక్కడ వేదికపై ఉండబోవుచున్నారని అతడు మీకు చెప్పలేడు, అది అతనికి తెలియదు. మరియు నాకు కూడా తెలియదు. నేను రాత్రికి వచ్చి, కార్డులలో ఎక్కడో ఒక చోట నుండి పది లేదా పదిహేను, తీసుకుంటాను. దానికి మీ స్వస్థతతో ఎటువంటి సంబంధము లేదు. మీరు సరిగ్గా అక్కడే కూర్చోవచ్చును. చూడండి, గత రాత్రి, గతరాత్రి ఇక్కడ ఎంతమంది ఉన్నారు? మీ చేతులను చూద్దాం. కూడికయందంతటా ప్రజలు ఏ విధంగా స్వస్థపరచబడ్డారు కదా!

103 ఇప్పుడు, అది ఎనభై-ఐదు, ఎనభై -ఆరు, ఎనభై-ఏడు, ఎనభై-ఎనిమిది, ఎనభై-తొమ్మిది, తొంభై. వారిని సరిగ్గా ఇప్పుడే రానిద్దాము. B, ఎనభై-ఐదు, ఎనభై-ఆరు, ఎనభై-ఏడు, ఎనభై-ఎనిమిది, ఎనభై-తొమ్మిది, తొంభై. అది ఒక్కటి... నిశ్చయముగా, మనకు అవసరమైయున్నది...మరియు ఎవరైనా...ఇక్కడ మరొకరు ఉన్నారు, అవును, అది దానిని సరిచేస్తుంది. తొంభై, ఇప్పుడు తొంభై నుండి వంద వరకు. తొంభై, తొంభై-ఒకటి, తొంభై-రెండు, తొంభై-మూడు, తొంభై-నాలుగు, తొంభై-ఐదు, తొంభై-ఆరు, తొంభై-ఏడు, తొంభై-ఎనిమిది, -తొమ్మిది.

104 మీరు కదలలేకున్నట్లైతే, మీరు...మనము ఇక్కడ కొన్నిటిని, లేదా మూడు చక్రాల కుర్చీలను కలిగియున్నామని నేను చూస్తున్నాను, అవి నాలుగు, అని నేను నమ్ముచున్నాను, నేను చూడగలుగుచున్నాను. మీ నంబరు పిలువబడిన, ఒక—ఒక ప్రార్థనా కార్డును మీరు కలిగియుండి, మరియు మీరు కదలలేకున్నయెడల, కేవలం మీ చేతిని పైకెత్తండి, మేము దానిని పైకి తీసుకొని వస్తాము

105 మరియు మీకు ఏ ప్రార్థనా కార్డు లేనట్లైతే, కేవలం అక్కడ కూర్చొని ప్రార్థించండి, మరియు “ప్రభువైన యేసు, ఈ రాత్రి అది నేనే అగుదునుగాక,” అని చెప్పండి. ఇక్కడ ఎంతమందికి ప్రార్థనా కార్డు లేదు, మీ చేయి పైకెత్తండి. ఓ, మై! మంచిది, ఇప్పుడు మనము దీనిని చెబుదాము, ఇది వినుటకు భక్తిహీనముగా అనిపించదని నేను ఆశిస్తున్నాను. అయితే మనమిట్లు అనుకుందాము, ఒకప్పుడు ప్రార్థనా కార్డు లేని ఒక చిన్న స్త్రీ అక్కడున్నది. ఆమె జనసమూహమును నెట్టుకుంటూ వెళ్ళినది, ఆమె ఇట్లనుకున్నది (ఇప్పుడు జాగ్రత్తగా వినండి), “నేను ఆ మనుష్యుని వస్త్రమును ముట్టుకోగలిగితే చాలును, నేను స్వస్థత

పొందుకుంటాను." ఆ కథ ఎంత మందికి తెలుసు? మంచిది. మరియు ఆమె ఏమి చేసినది? ఆమె ఆయనను ముట్టుకొని, మరియు అక్కడకు వెళ్ళి కూర్చున్నది. మరియు యేసు వెనుకకు తిరిగాడు, ఆమె ఎక్కడ ఉన్నదో ఆయనకు తెలుసు. అది నిజమేనా? ఆమె సమస్య ఏమిటో ఆయనకు తెలుసు. అది నిజమేనా? ఆమెయొక్క సమస్య ఏమిటో ఆయనకు తెలుసు, కావున ఆమెయొక్క సమస్య ఏమిటన్నది ఆయన ఆమెతో చెప్పాడు. మరియు ఆమె తన శరీరములో ఆ రక్తస్రావము ఆగిపోవడాన్ని అనుభూతి చెందినది. అది నిజమేనా? ఎందుచేత? ఆమె ఆయనను ముట్టినది.

106 ఇప్పుడు, హెబ్రీ ప్రకారముగా, హెబ్రీ పత్రిక ప్రకారముగా, సరిగ్గా ఇప్పుడు యేసు ప్రధానయాజకుడై యున్నాడని, మన బలహీనత చేత తాకబడగల ప్రధానయాజకుడై యున్నాడని ఇక్కడున్న ఎంతమంది క్రైస్తవులకు తెలుసు? ఆయన అదేయైయున్నాడా? మంచిది, ఆయన అదే ప్రధానయాజకుడైన, అదే కార్యాలయములో, ప్రధానయాజకుడై యున్నయెడల, అప్పుడు ఆయన ఏ విధంగా ప్రవర్తిస్తాడు? సరిగ్గా అప్పుడు ప్రవర్తించినట్లే ఇప్పుడును చేస్తాడు. మీరు దానిని నమ్ముతున్నారా? మీరు దానిని నమ్మగలిగితే, ఆయన అప్పుడు ఏ విధంగా పని చేశాడో ఇప్పుడును అలాగే చేస్తాడు, మంచిది. ఎంతమంది దానిని నమ్ముతున్నారు, మీ చెయ్యి పైకెత్తి, ఇట్లు చెప్పండి, "నేను దానిని వాస్తవంగా నమ్ముచున్నాను."?

107 మంచిది, వారు ప్రార్థనా వరుసను కట్టడానికిముందు, మనము అక్కడ ఒక ప్రార్థనా వరుసను కలిగియుందాము. ఆయన ఇక్కడున్నాడని నాకు తెలుసు. నేను——నేను——నేను ఆయన సన్నిధిని అనుభూతి చెందుచున్నాను, మరియు ఆయన ఇక్కడ ఉన్నాడని నాకు——నాకు తెలుసు. రండి. ప్రార్థనా వరుస సిద్ధమైనదా? నేను అక్కడనుండి పిలవబోవుచున్నాను. మీరు కేవలం——కేవలం ప్రార్థించండి, కేవలం ఇటువైపు చాసి మరియు ప్రార్థించండి, కేవలం నమ్మండి.

108 కళ్ళజోడు పెట్టుకొన్న ఒక స్త్రీ ప్రక్కన కూర్చొని నా వైపు చూస్తున్న ఒక చిన్న స్త్రీ ఇక్కడ కూర్చొనియున్నది. అది ఆ స్త్రీ పైన వ్రేలాడుటను మీరు చూడటంలేదా? ఇటు చూడండి. చూశారా? ఆమె గుండె జబ్బుతో బాధపడుతుంది. దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడని నీవు నమ్ముచున్నావా? నీవు నమ్ముచున్నట్లైతే, నీ చెయ్యి పైకెత్తు. నీకున్న సమస్య అదేయైయున్నది. అది నిజము. ఇప్పుడు అదే నీ సమస్య అయినట్లైతే, ప్రజలు చూడగలుగునట్లు నీ చెయ్యి పైకెత్తు, ఆ విధంగా నీ చెయ్యి పైకెత్తు. ఇప్పుడు, ఇక నీవు దానిని ఎంతమాత్రము కలిగియుండవు. నీ విశ్వాసము నిన్ను బాగుచేసినది.

109 ఆయన నిన్న, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు. ఓ, ఒక భేదమైనది ఉన్నది; అయితే యేసు క్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు. ఇది-‐-ఇప్పుడు కేవలం ప్రార్థన చేస్తూనే ఉండండి, చూడండి, మీరు తెలుసుకొనుటకు, మీరు ఇక్కడ ఉండవలసిన పనిలేదు.

110 ఇపుడు, ఈమె ఒక స్త్రీయైయున్నది. నాకు తెలిసినంత వరకు, నా జీవితములో నేను ఎన్నడూ ఆమెను చూడలేదు, ఆమె కేవలం ఇక్కడ నిలబడియున్న ఒక స్త్రీయైయున్నది, మరియు ఒక ప్రార్థనా కార్డును కలిగియున్నది, మరియు నీవు పిలవబడతావో లేదో కూడా తెలియకయున్నావు. ఎవరో నీకు ఒక ప్రార్థనా కార్డు

ఇచ్చారు, మరియు నీ——నీ సంఖ్య పిలువబడినది, కావున నీవు నేరుగా ఇక్కడికి వచ్చావు. అది నిజమేనా? మరియు నీవేమైయున్నది, నీవెవరన్నది, నీవెక్కడనుండి వచ్చావన్నది, నీకేమి కావాలన్నది, అసలు దానిగూర్చి తెలుసుకొనుటకు నాకు ఎటువంటి మార్గము లేదు. నేను కేవలం ఒక పురుషుడిని, నీవు ఒక స్త్రీవి. అది నిజము. ఇలాంటి దృశ్యమే బైబిలు గ్రంథములో, యోహాను సువార్త 4వ అధ్యాయంలో ఒకసారి జరిగినది.

111 ఇప్పుడు నీవు ఇట్లనవచ్చును, "సహోదరుడా బ్రెన్‌హామ్, సరిగ్గా, కొద్దిసేపటి క్రితం నీవు ఏమి చేసావు?" అది ప్రారంభించబడినది, చూశారా. నాకు తెలియదు, చూడండి. ఆయనే దానిని చేయవలసియున్నది. నాకు తెలియదు. ఆ స్త్రీ అక్కడికి ఎలా వచ్చింది? నా జీవితంలో ఆ స్త్రీని నేను ఎన్నడూ చూడలేదు. ఆమె నాకు పూర్తిగా పరిచయం లేని వ్యక్తి. ఆమె ఒక స్త్రీ అని నేను నమ్ముచున్నాను. సరిగ్గా ఇప్పుడే అక్కడ జనసమూహములో స్వస్థత పొందుకున్న వ్యక్తి ఎవరు? నీవు... అవును. మనము ఒకరికొకరము అపరిచితులము. అది నిజమైతే, నీ చేతిని *ఈ* విధంగా ఊపు. చూశారా? ఆ స్త్రీని నేనెన్నడూ చూడలేదు. అయితే ఆమె నమ్ముచూ, అక్కడ కూర్చొనియున్నది. ఇప్పుడు, ఆమె దేనినో తాకింది, ఆమె తాకలేదా? నన్ను తాకడం వలన ఏ ఉపయోగమూ ఉండదు.

112 అయితే ఇప్పుడు బైబిలు గ్రంథం ఖచ్చితంగా దేవునియొక్క వాక్యమైయున్నదని మీరు చూడటంలేదా? ఆయన నిన్న, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు. క్రీస్తేయైయున్న ఆ పరిశుద్ధాత్మకు మనము ఆలయములుగా మారినము. చూశారా? అదే నిజమైన విత్తనము. పిదప, ఆ నిజమైన పరిశుద్ధాత్మ వాక్యముయొక్క నిజమైన విత్తనములోనికి ప్రవేశించినట్లైతే...అది కేవలం కొంత భాగాన్ని మాత్రమే తీసుకోదు (ఎందుకంటే, దయ్యము దానిని వాడుకుంటుంది), మీరు దానంటినీ, చూడండి, దానిలోని ప్రతీ వాక్యమును తీసుకోవలసియున్నది; ఎందుకనగా, ఆయన సగం దేవుడు కాదు, ఆయన సంపూర్ణమైన దేవుడు. చూశారా? మరియు అదే జరుగుతుంది.

113 ఇప్పుడు, ఇక్కడ ఒక స్త్రీ ఉన్నది, నేను ఆమెను ఎన్నడూ చూడలేదు. ఇటువంటి స్త్రీనే యేసు ఒకసారి కనుగొన్నాడు, బహుశా ఇటువంటి పరిస్థితే కాకపోవచ్చును, నాకు తెలియదు. మరియు ఆయన ఒక బావి వద్ద కూర్చున్నాడు. ఆయన——ఆయన సమరయకు వెళ్ళవలసియున్నాడు. మరియు సమరయ, ఆ కొండ క్రింద భాగాన్న ఉన్నదని మనం కనుగొన్నాము. మరియు——మరియు లేదంటే, ఆయన సమరయను చుట్టి, యెరికోకు వెళ్ళుచున్నాడు, మరియు ఆయన సుఖారు పట్టణానికి వచ్చాడు. మరియు ఆయన ఒక బావిమీద కూర్చుని, ఆయన శిష్యులను ఆహారము కొరకు పంపించాడు.

114 ప్రపంచములో ఎన్ని జాతుల ప్రజలు ఉన్నారు? మూడు. హాము, షేము, యాపెతు యొక్క ప్రజలు. మనమందరము నోవహు నుండి వచ్చినవారము. మరియు ఆ సమయంలో మిగతా ప్రపంచమంతా నాశనం చేయబడినది. కేవలం మూడు జాతుల ప్రజలు, వారెవరనగా యూదులు, అన్యులు, మరియు సమరయులు (అంటే సగం యూదులు మరియు అన్యులు). మరియు లోకంలో ఉన్న జాతులన్ని ఇవేయైయున్నవి, చూడండి, కేవలం మూడు జాతులు.

115 దేవునిలో ప్రతిది మూడులో పరిపూర్ణమౌతుంది. సరిగ్గా ఈ రాత్రి నేను మాట్లాడుచున్న ఈ మూడింటివలె ఉన్నది: భేదమైనదాని యొక్క మూడు దశలు, వాక్యము శరీరధారియగుట యొక్క మూడు దశలు, మొదలగునవి. చూశారా?

116 ఇప్పుడు, యూదులతో మాట్లాడిన ఆయన——ఆయన, ఫిలిప్పుతో చెప్పాడు, అతడు నతానియేలును తీసుకువచ్చినప్పుడు, అతడు ఎక్కడ ఉన్నాడన్నది చెప్పాడు, మరియు ఇట్లన్నాడు, "అతడు చెట్టు క్రింద ఉన్నప్పుడే నేను అతణ్ణి చూశాను." ఆయన చెప్పాడు...అంద్రెయ పేతురును తీసుకొని వచ్చినప్పుడు, ఆయన ఇట్లన్నాడు, "నీ పేరు సీమోను, మరియు ఇప్పటి నుండి నీవు 'పేతురు' అని పిలువబడతావు." ఇంకా ఇట్లన్నాడు, "నీవు యోనా కుమారుడవు." చూశారా? ఇప్పుడు, వారంతా యూదులే.

117 మరి ఇక్కడైతే ఆయన ఒక అన్యురాలి వద్దకు వెళ్ళుచున్నాడు...ఒక అన్యురాలు కాదు, కానీ ఒక సమరయురాలు.

118 అన్యులయొక్క సమయము ఇప్పుడైయున్నది. ఆయన దానిని ఒక్కసారి కూడా అన్యుల మధ్య జరిగించలేదు. లేఖనములను పరిశోధించండి. ఏన్నాడూ జరిగించలేదు. అయితే సరిగ్గా రాకడకు ముందు, ఆయన దానిని చేస్తాడని, లూకా 22లో ఆయన వాగ్దానము చేశాడు.

119 అయితే ఆయన అక్కడ కూర్చొనియున్నాడు, మరియు ఇదిగో సగం యూదురాలు మరియు సగం అన్యురాలైన, ఒక స్త్రీ వచ్చినది. మరియు ఆయన ఆమెతో ఇట్లన్నాడు, "స్త్రీ, నాకు దాహమునకిమ్ము."

120 ఆమె ఇట్లన్నది, "ఎందుకు, నీవు దానిని, అంతగా అడుగకూడదు. మనము... ఇక్కడొక విభజన ఉన్నది. నీవు ఒక యూదుడవు, మరియు——మరియు నేను ఒక సమరయురాలను."

121 ఆయన ఇట్లు చెప్పాడు, "కానీ నీవు ఎవరితో మాట్లాడుచున్నావో నీవు ఎరిగియుంటే, నీవే నన్ను దాహమునకిమ్మని అడుగుతావు." ఆయన ఏమి చేస్తున్నాడు? ఆమె ఆత్మను సంధిస్తున్నాడు. మరియు ఆమెయొక్క సమస్య ఏమిటో ఆయన కనుగొనిన వెంటనే, సరి, వెళ్ళి తన పెనిమిటిని తీసుకురమ్మని ఆయన ఆమెతో చెప్పాడు. తనకు పెనిమిటి లేడని ఆమె చెప్పినది. అందుకాయన ఇట్లన్నాడు, "అది నిజము, నీకు ఐదుగురు పెమినిట్లున్నారు."

122 ఇప్పుడు, పరిసయ్యులు ఆయన దానిని చేయుటను చూసినప్పుడు, గమనించండి. సరిగ్గా, ఆ వాక్యము వద్దనే ఉన్న ఆ భేదమైనది, మరి వారేమన్నారు? వారిట్లన్నారు, "ఈ మనుష్యుడు బయెల్జెబూబు, ఒక సోదె చెప్పువాడు." చూశారా?

123 మరియు యేసు ఇట్లు చెప్పాడు, "ఇదే కార్యమును చేయుటకు పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు దాని గురించి ఇలా ఎవరైనా మాట్లాడితే, వారు ఎన్నడూ క్షమించబడరు." అదిగో వారే ఆ భేదమైనవారు. చూశారా? అయితే ఆ సమయంలో మాత్రం ఆయన వారిని క్షమిస్తానని చెప్పాడు, ఎందుకనగా పరిశుద్ధాత్మ ఇంకనూ రాలేదు; బలియర్పణ, ఆ గొర్రెపిల్ల ఇంకనూ చనిపోలేదు.

124 అయితే మరి ఆ స్త్రీ ఆ విధంగా ఆలోచించలేదు. ఆ స్త్రీ ఇట్లన్నది, "అయ్యా, నీవు ఒక ప్రవక్తవని నేను గ్రహిస్తున్నాను." వందల సంవత్సరాలుగా వారికి ప్రవక్త లేడు.

ఇట్లన్నది, "నీవు ఒక ప్రవక్తవని నేను గ్రహిస్తున్నాను. ఇప్పుడు, క్రీస్తనబడే మెస్సీయా, ఆయన వచ్చినప్పుడు, ఆయన దానినే చేస్తాడని, మేము ఎరిగియున్నాము."

125 మంచిది, ఆయన చేసినది అదేయైతే, అప్పుడు ఆయన నిన్నా, నేడు ఒక్కటేరీతిగా ఉన్నాడు. అప్పుడు ఆయన ఆ విధంగానే తననుతాను బయలుపరచుకున్నాడు, ఈ రోజు కూడా అది ఆ విధంగానే లేదా? అట్లే ఉండవలసియున్నది! ఇప్పుడు, ఇక్కడ మరలా ఒక స్త్రీ మరియు ఒక పురుషుడు కలుస్తున్నారు. ఆమె ఆ స్త్రీ కాదు, నేను ఆ మనుష్యుడిని కాదు. మరి అయినను అదే పరిశుద్ధాత్మ ఇక్కడ ఉన్నాడు, మరియు ఆయన చేసిన అదే కార్యాలను, మనుష్యకుమారుడు బయలుపరచబడు దినమున మనము కూడా చేస్తామని ఆయన వాగ్దానం చేశాడు.

126 ఇప్పుడు, నిన్ను ఎరుగనివాడనైయ్యుండి (మరియు అది సత్యమని నీకు తెలుసు), మనము పూర్తిగా అపరిచితులమైయున్నాము, మరియు నీవిక్కడ నిలబడియున్నావు. ఏదో...నీకు ఏదో సమస్య ఉండవచ్చును, బహుశా లేకపోవచ్చును, నాకు తెలియదు. కానీ ప్రభువైన యేసు, ఆయనయొక్క పరిశుద్ధాత్మ ద్వారా, నీ సమస్య ఏమిటన్నది, నాకు బయలుపరచినట్లైతే, అప్పుడది ఒక మానవుడు కాదు గాని, దేవుని కుమారుడని నీవు నమ్ముతావా? దేవుడు వాడుకునే *ఈ* గుడారము, ఇది కేవలం పొట్టు మాత్రమే, అది ఆయన—ఆయన ఏర్పరచుకున్న ఎవరైనా కావచ్చును. ఆయన—ఆయన సార్వభౌమాధికార కృప ద్వారా మరియు ఎన్నిక ద్వారా దానిని చేస్తాడు. మరి, అయితే మీరు నమ్ముతారు. నీవు నమ్ముతావా? [ఆ సహోదరి, "ఆమేన్" అని చెప్పినది.—సంపా.]

127 జనసమూహములోనున్న ఎంతమంది దానిని నమ్ముతారు? ఇక్కడ ఈ వెలుగు యెదుట మేమిద్దరం నిలబడియున్నాము, ఈ జీవితంలో మేము ఎన్నడూ కలుసుకోలేదు, ఆమె ఎవరన్నది, ఆమె ఏమైయున్నదీ, ఆమె ఎక్కడ నుండి వచ్చినది, ఆమెకు ఏమి కావాలన్నది, నాకు తెలియనే తెలియదు. అక్కడున్న ఆ స్త్రీని నా జీవితములో నేనెన్నడూ చూడనట్లే, ఈమెను కూడా నా జీవితంలో నేనెన్నడూ చూడలేదు. అయితే, చూడండి, మీతో ఏమి చేపించాలని నేను ప్రయత్నిస్తున్నానంటే: ఆ భేదమైనదానిని మీయొద్ద నుండి తొలగించుకోండి, మరియు వాక్యము సరిగ్గా ఇక్కడ మనమధ్య శరీరధారియైనప్పుడే వాక్యమును నమ్మండి. వాక్యము మన స్వంత శరీరములో జీవము దాల్చుచున్నది, అదియే దేవుని సన్నిధిని చూపిస్తుంది.

128 ఇప్పుడు ఆయన దానిని ఆమెకు దయచేయును గాక. ఆమె ఒక యోగ్యమైన కోరికనే కోరుకుంటున్నది. ఆమెకు పిల్లలు లేరు, ఆమెకు ఒక బిడ్డ కావాలి. ఆమెకు దాదాపు నలభై సంవత్సరాలు. అది ఖచ్చితంగా అసాధ్యమైనదేమి కాదు.

129 వారి జీవితమంతా గొడ్రాళ్ళుగా ఉండి, మరి ఈ విధంగానే వేదిక మీదకు రాగా, ప్రభువు వారికి బిడ్డలను దయచేసినట్టి స్త్రీలు, సరిగ్గా ఇప్పుడు అక్కడ కూర్చునియున్నారు. మీలో అది తెలిసినవారు ఎవరైనా మీ చెయ్యి పైకెత్తండి. చూశారా? చూశారా? మొన్నటి దినమున, ఆదివారము, నేను ఇక్కడినుండి వెళ్ళిన తర్వాత, ఆదివారం మధ్యాహ్నము, నేను ఒక చిన్న ప్రియమైన అమ్మాయిని ఎత్తుకున్నాను; ఆమె తల్లి గొడ్రాలైయుండగా, ప్రభువు మాట్లాడినాడు. మరియు ఆ

చిన్న బాలిక, ఎంతో ప్రియమైన ఆ చిన్నది, ఆమె ఇక్కడున్నదా? ఆమె ఎక్కడున్నది? అవును. ఆమె ఇక్కడున్నది, సరిగ్గా ఇక్కడే, సరిగ్గా ఈ దిగువున కూర్చొనియున్నది. ఆ తల్లి సరిగ్గా అక్కడే కూర్చొనియున్నది. ఇదిగో ఆ చిన్న బాలిక, స్వయంగా తానే ఇక్కడున్నది. ఆమెను చూస్తున్నారా? ఆమె దేవునియొద్ద నుండి వచ్చిన ఒక పలుకబడిన మాటయైయున్నది.

130 ఇప్పుడు, నీవు నీ హృదయమంతటితో ఆయనను నమ్ముతావా? నీలో సరిగ్గా ఇప్పుడు నీవు అనుభూతి చెందుతూ, నీవు కలిగియున్న ఆ ఆశీర్వాదము, అది దేవుడు జవాబునిచ్చుటయని నీవు నమ్ముతున్నావా? నీ పేరు ఏమిటో దేవుడు నాకు చెప్పియున్నట్లయితే, తద్వారా నీ బిడ్డకు నీవు పేరు బెడుతావు, నీవు నమ్ముతున్నావా? అలాగైతే, శ్రీమతి. థాంప్సన్, నీ హృదయమంతటితో నీవు నమ్మినయెడల, నీవు ఇంటికి వెళ్ళి మరియు నీ బిడ్డను పొందుకోవచ్చును.

131 నీ హృదయపూర్వకంగా నీవు నమ్ముతున్నావా? కేవలం విశ్వాసము కలిగియుండుము, సందేహపడకుము, కేవలం దేవుని నమ్ముము. దేవుడు దేవుడే.

132 అయ్యా, నీవు ఎలా ఉన్నావు? మనము కూడా అపరిచితులమేనని, నేను అనుకొనుచున్నాను. నాకు తెలిసినంతవరకు, నా జీవితంలో నేను నిన్ను చూసిన ఒకేఒక్కసారి, అది నీవు ఇక్కడికి వస్తున్నప్పుడేయై యున్నది. మరియు నీవు వస్తున్నప్పుడు, నీవు సహోదరుడు షకారియన్, లేదా అది ఎవరు... మెషేగన్, గాయకుడైన, సహోదరుడు మెషేగన్ యొక్క మేనమామయని నేను అనుకున్నాను. మరియు పిదప నీవు ప్రార్థనా వరుసలోనికి వెళ్ళడం నేను చూశాను. ఇప్పుడు, నీవు మరియు, లేదా, నీవు నాకు ఒక అపరిచితుడవై యున్నాను, మరియు అలాగే, నేను నీకు ఒక అపరిచితుడనై యున్నాను. ఇప్పుడు, నీవు——నీవు, బహుశా నీవు కోరుచున్నదానిని ప్రభువైన యేసు నాకు చెప్పినట్లైతే, మనం కేవలం దానిని అట్లనుకుందాము; నీవు, నీవు ఏమి కోరుచున్నావన్నది నాకు చెప్పినయెడల. ఇప్పుడు, ఆయన ఇదివరకే దానిని నీకు ఇచ్చాడు. ఒకటే విషయం ఏమిటంటే, కేవలం దానిని నమ్ముటకు సరిపడ విశ్వాసము అవసరమైయున్నది.

133 ఇప్పుడు, ఎంతమందికి అది అర్థమైనది? కేవలం మీరు అడిగినది పొందుకుంటారని నమ్ముటకు సరిపడ విశ్వాసముంటే చాలు! చూశారా?

134 ఇప్పుడు, ఇప్పుడు, ఏదో ఒకదానిని కోరుచూ నీవు పైన ఇక్కడ ఉన్నట్లైతే, మరియు నీ కోరిక ఏదో ఆయన నాకు చెప్పగలిగినయెడల, అప్పుడు నీ కోరిక ఏదో నాకు తెలియదని నీవు ఎరిగియున్నావు, అలాగైతే దానిని చేయుచున్న ఏదో ఒకటి ఇక్కడ ఉండవలసియున్నది. ఇప్పుడు, వాక్య ప్రకారముగా, ఆయన దానిని చేస్తాడని వాగ్దానం చేశాడు. వారి హృదయములలోని తలంపులను ఆయన ఎరిగియున్నాడు. అది నిజమేనా? మంచిది.

135 స్వస్థత పొందాలనే గొప్ప కోరిక నీకున్నది. ఒక విషయం, నీవు నరాల ఉద్రిక్తత పరిస్థితితో బాధపడుచున్నావు, చాలా తీవ్రమైన నరాల ఉద్రిక్తత. అది నిజము. మరొక విషయము, నీకు వెన్ను సమస్య ఉన్నది, మరియు కొంతకాలంగా ఆ వెన్ను సమస్య చాలా దారుణంగా ఉన్నది, నీకు దానిపై శస్త్రచికిత్స కూడా చేయబడినది. అది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు** అయ్యున్నది. అది నిజము. చూడండి. అది నిజము. మరియు ఇదిగో మరొక విషయమేమిటంటే, నీయొక్క లోతైన

కోరిక, ఏదనగా, నీవు ఆత్మ బాప్తిస్మమును పొందుకోవాలని కోరుచున్నావు. అది ఖచ్చితముగా నిజము. ఇక్కడికి రమ్ము.

136 ప్రియమైన దేవా, యేసుక్రీస్తు నామములో, ఈ మనుష్యుడు ఈ చోటును వేడిచి వెళ్ళేలోపు, ఇతడు పరిశుద్ధాత్మతో నింపబడును గాక, యేసు నామములో. ఆమేన్.

ఇప్పుడు దానిని పొందుకో, నా సహోదరుడా. కేవలం విశ్వాసమును కలిగియుండుము, సందేహించకుము.

137 ఎలాగున్నావు? నాకు తెలిసినంతవరకు, మనం ఒకరికొకరం అపరిచితులమే, అని నేను అనుకొనుచున్నాను. అది నిజమైతే, ఏమిటీ, ప్రజలకు తెలియునట్లు, మనం అపరిచితులమని వారు చూచునట్లు నీ చెయ్యిని పైకెత్తుము. నాకు తెలిసినంతవరకు, నా జీవితంలో నేనెన్నడూ ఆమెను చూడలేదు. మరియు బయట జనసమూహములో నుండియైతేనే తప్ప, ఆమె కూడా నన్ను ఎన్నడూ చూడలేదని నేను అనుకొనుచున్నాను. ఎందుకనగా పరలోకపు తండ్రికి తెలుసు, మరియు ఇదిగో ఆయనయొక్క వాక్యము ఇక్కడుండగా, నా జీవితములో, నాకు తెలిసినంతవరకు, నేనెన్నడూ ఈ స్త్రీని చూడలేదని ఆయనకు తెలుసు. కావున, నీవు దేనికొరకు ఇక్కడ ఉన్నావో నాకు తెలియదు, నీవెవరవన్నది, ఏమిటన్నది, లేదా నీ గురించి ఏమియును నాకు తెలియదు. నేను నీకు ఒక్క విషయమైనను చెప్పలేను.

138 విషయమేమిటంటే, అది కేవలం ఒక వరమైయున్నది. నేను గనుక---కొద్ది సేపటి క్రితం నేను దానిని వివరించుటను నీవు విన్నావు. కొద్దిగా ముందుకు జరుగు, ఆయన ఏమి చెప్తాడో విను; నేను ఏమి చూస్తానో, నేను దానిని చెప్పగలను. ఆయన చెప్పనిదానిని, నేను చెప్పలేను. నా స్వంతగా నేను చెప్తే, మరది తప్పవుతుంది. చూశారా? అది తప్పవుతుంది. కానీ ఆయన దానిని చెప్పినట్లైతే, అది ఖచ్చితంగా సరియౌతుంది. అది ఎన్నడూ, అది ఎన్నడూ తప్పు అవ్వలేదు. అది దేవుడైయున్నంతవరకు అది ఎన్నడూ తప్పు అవ్వదు. చూశారా? చూడండి, ఎందుకనగా దేవుడు తప్పు అవ్వజాలడు.

139 అయితే నీకేమి కావాలన్నది దేవుడు నాకు చెప్పగలిగితే, నీ కోరిక ఏమిటన్నది, లేదా——లేదా నీవు దేని కొరకు ఇక్కడున్నావన్నది, నీవు చేసిన ఏదైనా విషయమును, లేదా అటువంటిది, అటువంటి దేనినైనా, లేదా నీవెవరవన్నది, నీవు ఎక్కడనుండి వచ్చావన్నది, లేదా ఆయన నాకు ఏమి చెప్పగోరుచున్నాడో దానిని చెప్పగలిగితే, నీవు నమ్ముతావా? నీకు ధన్యవాదములు.

140 ఒక విషయము, నీ పాదములలో నీకు సమస్య ఉన్నది. నీ పాదములలో నీకు బాధకలుగుచున్నది. అది నిజము, నీ---నీకు స్త్రీ సంబంధమైన సమస్య ఉన్నది, స్త్రీలకు సంబంధించిన రుగ్మత ఉన్నది. మరియు నీ హృదయములో నీవు ఒక గొప్ప కోరికను కలిగియున్నావు, ఎందుకంటే ఈ మధ్యనే నీవు ఒకరిని లేదా ఒకదానిని కోల్పోయావు. అది ఒక అబ్బాయి, మరియు నీ అబ్బాయి ఇంటిని విడిచిపెట్టి, పారిపోయాడు, మరియు అతడు తిరిగి వచ్చునట్లు నేను ప్రార్థించాలని నీవు కోరుచున్నావు.

141 పరలోకమందున్న దేవా, ఆమె బిడ్డను, మరియు స్వస్థతను ఆమెయొద్దకు పంపుము. ఈ రాత్రి దారిలో పరిశుద్ధాత్మ ఆ యౌవనస్థుణ్ణి ఆపివేయును గాక, అతణ్ణి తిరిగి అతని తల్లియొద్దకు పంపించును గాక. యేసు నామములో. ఆమేన్.

142 ఎరిగియున్నవాడైన ఆయన అతణ్ణి తిరిగి నీయొద్దకు పంపిస్తాడు. చింతించకుము. ఇప్పుడు నమ్ముము, సందేహపడవద్దు. కేవలం నీ హృదయమంతటితో, విశ్వాసము కలిగియుండుము. నీవు నమ్మిక మాత్రముంచుము, మరియు దేవుడే ఆ మిగతాదానిని అనుగ్రహిస్తాడు.

143 ఇప్పుడు, కేవలం ఆ మూడు లేదా నాలుగు వివేచనలు, అవి ఏమైయున్నప్పటికి, చూడండి, నాకు——నాకు ఏమి కనబడనట్లుగా అయిపోయినది. నేను దానిని వివరించలేను, దానిని వివరించుటకు ఏ మార్గము లేదు. మీరు ఇట్లనవచ్చును, "అక్కడ నలభై-ఐదు నిమిషాలు లేదా మరియెక్కువ సేపు నీవు బోధించిన దానికంటే అది ఇంకా దారుణమని నీ భావమా, నీవు అట్లు అనుకుంటున్నావా?" అవును, అయ్యా. అది మూడు గంటలైనా కూడా, అది అంత ఎక్కువగా ఉండదు.

144 ఒక స్త్రీ ప్రభువైన యేసుయొక్క వస్త్రాన్ని ముట్టినది. మరియు ఆ ప్రజలు నన్ను ముట్టుకోవడం లేదు. ఏంటీ, ఇక్కడున్న ఈ స్త్రీ, ఇటు చూడుము, ఆమె కేవలం...(నీ చేతులను నాపై ఉంచుము. చూశారా?) ఆమె నన్ను ముట్టుకున్నది, ఒక్క కార్యము కూడా జరుగలేదు, నేను కేవలం ఒక మానవుణ్ణి. అయితే ఆమె ఆయనను ముట్టుకోవలసియున్నది. మరియు నేనైతే, ఒక వరము ద్వారా, కేవలం—— కేవలం...అది తొలగిపోతుంది, నేను అనునదంతా ప్రక్కకు తొలగిపోతుంది, మరియు నేను ఏమి చూస్తానో కేవలం దానినే చెప్తాను. చూశారా? మరియు అంతే. చూడండి, నన్ను ముట్టుకోవడంలో ఏమి లేదు, అయితే ఆమె నా ద్వారా యేసుని ముట్టుకుంటుంది. ఆ విధంగానే ఆ స్త్రీ యేసు ద్వారా దేవుడిని ముట్టుకున్నది, ఆమె విషయమేమిటో ఆయనకు తెలియనప్పుడు అట్లు చేసినది. ఆమె కేవలం ఆయన వస్త్రమును ముట్టుకున్నది, వెళ్ళి మరియు కూర్చున్నది. మరియు ఆయన——ఆయన ఇట్లన్నాడు, "నన్ను ముట్టుకున్నది ఎవరు?"

145 మరియు అపొస్తలులు ఇట్లన్నారు, "ఏంటీ, అందరూ నిన్ను ముట్టుకొనుచున్నారు. నీవు ఎందుకు అలా అడుగుచున్నావు?"

ఆయన ఇట్లన్నాడు, "కానీ ప్రభావం నాలోనుండి వెళ్ళినదని నేను గ్రహించుచున్నాను."

146 ఇప్పుడు, ప్రభావము అంటే ఏమిటో మీకు తెలుసా? బలము. ఒక్క స్త్రీ ఆయనను ముట్టడంవలన ఆయన బలహీనమయ్యాడు, మరి ఆయన దేవుని కుమారుడైయున్నాడు. మరి, కృపచేత రక్షించబడినట్టి, ఒక పాపినైన నా విషయమేమిటి? అది ఎందుకని ఎక్కువ ఉన్నదో మీకు తెలుసా? ఎందుకనగా ఆయన ఇట్లు చెప్పాడు, "నేను చేయు క్రియలను మీరును చేయుదురు. నేను నా తండ్రి దగ్గరకు వెళ్ళుచున్నాను గనుక, వీటికంటె మరి గొప్పవియు మీరు చేయుదురు." "మరి గొప్పది," అని అది అక్కడ చెప్పబడినది, కానీ సరియైన గ్రీకు అనువాదము ఏమిటంటే, "వీటికంటే మరెక్కువ చేయుదురు."

147 ఇప్పుడు, నాకు తెలియని స్త్రీ. ఆమె గురించి నాకు ఏమియు తెలియదు. ఇతరులు ఎలాగో అలాగే ఆమె కూడా నాకు పూర్తిగా అపరిచితురాలైయున్నది. మేము ఒకరికొకరము అపరిచితులమైయున్నాము. కేవలం ప్రజలు దానిని ఎరుగునట్లు, నీవు నీ చెయ్యిని పైకెత్తి, ఇట్లు చెప్పుము, "మేము అపరిచితులము." ఇప్పుడు, దేవుని కుమారుడు, ఒకసారి ఆయన ఇటువంటి ఒక చిన్న దృశ్యములో, ఒక బావి వద్ద ఒక స్త్రీని కలుసుకున్నాడు, మరియు ఆయన ఆమెతో కేవలం ఒక క్షణం మాట్లాడినాడు, మరియు ఆమె సమస్య ఏమిటో ఆయన ఎరిగియున్నాడు, మరియు ఆమె సమస్య ఏమిటో ఆయన ఆమెకు చెప్పాడు. మరియు కాబట్టి దాని ద్వారా, ఆయన మెస్సీయా అని ఆమె తెలుసుకున్నది. ఇప్పుడు అది—అది నేను...నీవు నన్ను ముట్టుకున్నావు, నేను నిన్ను ముట్టుకున్నాను, అయితే ఏమీ జరగలేదు. కానీ (ఒక వరము ద్వారా) నా విశ్వాసము మరియు (దానిని నమ్ముట ద్వారా) నీ విశ్వాసము ఆయనను తాకగలిగినట్లైతే, మరియు ఆయన మన ద్వారా...నా ద్వారా నీతో మాట్లాడగలడు, అప్పుడు ఆయన సికారులో ఆ—ఆ బావియొద్ద ఉన్నట్లే ఇక్కడను ఉన్నాడని నీవు తెలుసుకొందువు. చూశారా? ఆయన నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడు. నీవు దానిని నమ్ముతున్నావా?

148 నీకు ఎన్నో ఇబ్బందులు, ఎన్నో బాధలు, క్లిష్టపరిస్థితులు ఉన్నవి! నీవు ప్రార్థన చేపించుకోగోరుచున్న ఒక ప్రాముఖ్యమైన సంగతి కీళ్ళ నొప్పుల గురించియైయున్నది. అది నిజము. అది నిజమేనా? నీవు కీళ్ళనొప్పులతో బిగుసుకుపోతున్నావు. నీవు చూసినప్పుడు నీ చెయ్యి పైకెత్తి...

149 మరియు నాకు జ్ఞాపకమున్నంతవరకు, నీవు ఒక విధంగా నెమ్మదిగా నడిచి వెళ్ళావు. కేవలం ఒక్క నిమిషము ఆగుము, బహుశా ఇంకేదైనా చెప్పబడవచ్చును...లేదా, మీకు తెలుసా, మీరు విషయాలను అనుభూతిచెందుతారు; ప్రజలు, మీకు తెలుసా, దానికి ఎదురుగా శ్వాస వస్తున్నట్లు ఉంటుంది. వారు ఇట్లంటారు, "ఏంటీ, అతడు దానిని ఊహించాడు," లేదా, మీకు తెలుసా, అటువంటిదేదో అంటారు.

150 అయితే, నీవు ఒక మంచి వ్యక్తిలాగా అగపడుచున్నావు, కేవలం ఒక్క క్షణం నాతో మాట్లాడుము. మనము కొద్దిసేపు ఇక్కడ నిలబడదాము, ఎందుకంటే నీవు దేవునియొద్ద నుండి కోరుచున్న వేరొక విషయము కూడా నీ హృదయములో ఉన్నదని నేను అనుకొనుచున్నాను. ఇప్పుడు, నీ ప్రార్థనకు నేను జవాబునివ్వలేను, అయితే ఆయన ఇవ్వగలడు-...ఎందుకనగా, నీవు దానిని నమ్మినట్లైతే, దానికి ఇదివరకే జవాబు ఇవ్వబడియున్నది. కానీ కేవలం నీవు నమ్మగోరినయెడల; నిన్ను నమ్మునట్లు చేస్తుంది. ఇప్పుడు, నేను నీతో చెప్తున్నదేమిటనగా, అది ఇక్కడ లేనటువంటి ఒక ప్రియమైనవారి కొరకైయున్నది, మరది ఒక సహోదరుడైయున్నాడు, మరి ఆ సహోదరుడు అసలు ఈ దేశములోనే లేడు. అతడు చాలా సరస్సులు ఉన్నటువంటి, ఒక దేశమైన శీతల దేశములో ఉన్నాడు. మిచిగాన్ వంటిటిది అని నేను చెప్తున్నాను లేదా...అవును, అది మిచిగాన్‌లోనే యైయున్నది. మరియు అతడు మరణకరమైనదానితో బాధపడుతున్నాడు, మరియు అతడు బాధపడుచున్నది బాగుచేయబడలేని మూత్రపిండముల జబ్బుతోయైయున్నది. అది నిజము, నిజము కాదా? అది **యెహోవా ఈలాగు**

**సెలవిచ్చుచున్నాడు** అయ్యున్నది. ఇప్పుడు, నీ చేతిలో నీవు కలిగియున్న చేతిరుమాలు, మరి నీవు దానిని దేవుని యొద్దకు పైకెత్తియున్నావు, దానిని నీ సహోదరునికి పంపించి మరియు సందేహించవద్దు కానీ, నమ్మమని అతనితో చెప్పుము, మరియు అది, ఇప్పుడు నీవు నమ్మినట్లైతే అతడు స్వస్థపరచబడతాడు.

151 నీ హృదయమంతటితో నీవు నమ్ముతున్నావా? చూడుము, అలాగైతే, నీవు నమ్ముతున్నట్లైతే, చేయవలసినది ఒకే ఒక్కటి ఉన్నది, అదేమిటనగా, సంపూర్ణముగా దానిని స్వీకరించుటయే. అది సరియేనా?

152 ఇప్పుడు మీరు ఇట్లనవచ్చును, "ఆయన దానివైపే, ఆ ప్రజలవైపే చూస్తున్నాడు. ఆయన చేయుచున్నది అదేయైయున్నది, వారి వైపు చూసున్నాడు." మీరు దానిని ఎంతగానో చూస్తారు!

153 అయితే మీకు ఇది తెలియకపోవచ్చును...ఈ స్త్రీ, ఇక్కడున్న ఆ స్త్రీ, ఆ రోగి, నీవెవరవైనా గాని, ఇటువైపునుండి, పైకి రండి. నేను ఆమె వైపు చూడటం లేదు. నీ సమస్య ఏమిటో దేవుడు నాకు బయలుపరచగలడని నీవు నమ్ముతున్నావా? నీవు నమ్మినట్లైతే, ఇక్కడున్న ఈ స్త్రీ, ఇక్కడున్న ఈ స్త్రీ, ఈ రోగి, నీ చెయ్యిని పైకెత్తు. అవును. అవును. మంచిది, అలాగైతే నీ హృదయమంతటితో నీవు నమ్మినట్లైతే, ఆ ఉబ్బసము వ్యాధి నిన్ను ఇక ఎంతమాత్రము బాధించదు. మంచిది, ఇంటికి వెళ్ళి దానిని నమ్ముము. నీవు నమ్మినట్లైతే...?...

154 ఆమె వైపు చూడలేదు, చూశానా? చూడండి, అతడు...నీవు ఇటు చూడు, ఏమి జరిగినా గాని దర్శనం అక్కడున్నది. ఆమేన్! నీవు దానిని చూడలేకపోవుచున్నావా? దేవుడెంత పరిపూర్ణముగా ఉన్నాడో సరిగ్గా అంతే పరిపూర్ణముగా ఉన్నది!

155 నీవు కూడా, నమ్ముతున్నావా? ఆస్తమా నిన్ను కూడా, విడిచిపెడుతుంది, అది విడిచి వెళ్ళలేదా? అది వెళ్ళిపోతుందని నీవు నమ్ముతున్నావా? మంచిది, వెళ్ళి నీవు—నీవు ఆయనను నమ్ముతున్నావని ప్రభువైన యేసుకు చెప్పు.

156 ఆ కీళ్ళ సమస్య నిన్ను కుంటివానిగా చేస్తే ఏదోఒక రోజు నీవు ఒక—ఒక చిన్న కర్రను పట్టుకొని తిరగాల్సి యుంటుంది, అయితే అది అట్లు చేయబోవడంలేదు. అది అలా చేస్తుందని నీవు, నీవు నమ్మడంలేదు, నమ్ముతున్నావా? నీవు బాగవ్వబోవుచున్నావని నీవు నమ్ముతున్నావా? నీ దారిన వెళ్ళుము, మరియు యేసుక్రీస్తు నిన్ను బాగుచేస్తాడు.

157 గుండె జబ్బు ప్రజలను చంపేస్తుంది, అయితే అది నున్ను చంపనవసరంలేదు. దేవుడు నీ కొరకు దానిని స్వస్థపరచి, మరియునిన్ను బాగుచేస్తాడని నీవు నమ్ముతున్నావా? నీ హృదయమంతటితో దానిని నమ్ముచూ వెళ్ళు, ఇట్లు చెప్పు, "నేను దానికై నిజంగా నమ్ముచున్నాను."

158 నీవు ఇంగ్లీషు మాట్లాడతావా? నీకు ఇంగ్లీషు అర్థమౌతుందా? (ఎవరైనా రండి.) అవును, మంచిది. నేను ఆమెతో ఏమి చెప్తున్నానో దానిని నీవు ఆమెతో చెప్తావా? ఆమె నమ్మినట్లైతే, ఆ కడుపు జబ్బు ఆమెను వదిలిపెడుతుందని ఆమెతో చెప్పు. ఆమె—ఆమె దానిని నమ్ముతుందా? నీ వెన్ను సమస్య కూడా, నిన్ను విడిచిపెడుతుంది, కావున ఇప్పుడు నీవు నీ దారిన వెళ్ళి స్వస్థత పొందవచ్చును.

నీవెలా ఉన్నావు? నీవు నమ్ముతున్నావా?

159 వెన్ను సమస్యతో ఆ వెనుక కూర్చొనియున్న ఆ పురుషుడు, నేను దానిని చెప్పినప్పుడు నా వైపు చూస్తూ ఉన్నాడు. అతడు కూడా, స్వస్థత పొందగలడు, అయ్యా, నీవు నమ్మినట్లైతే చాలును. మంచిది, అయ్యా.

160 సరిగ్గా నీ ప్రక్కన కూర్చొనియున్న స్త్రీ, నీకు మెడ సమస్య ఉన్నది, నీకు అది, ఉంది కదమ్మా? దేవుడు నిన్ను స్వస్థపరుస్తాడని నీవు నమ్ముతున్నావా? ఆ చిన్నబాలుని మోకాళ్ళ కొరకు నీవు అతనిపై చేతులుంచగోరుచున్నావా, మరి, అతడు కూడా బాగవుతాడు. నీవు దానిని నమ్ముతున్నావా? నీకు ఆడవారి సంబంధమైన సమస్య, స్త్రీ సంబంధమైన సమస్య ఉన్నది, ఇప్పుడు నీకు అది లేదు. నీ విశ్వాసము నిన్ను స్వస్థపరిచి నిన్ను బాగు చేసినది.

161 యేసుక్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటే రీతిగా ఉన్నాడని మీరు నమ్ముతున్నారా? అలాగైతే మనము ఒకరి మీద ఒకరము చేతులుంచి మరియు ఈ విశ్వాస సహితమైన ప్రార్థనను చేద్దాము, మనలో ప్రతి ఒక్కరము, విశ్వాస సహితమైన ప్రార్థనను చేద్దాము.

162 ప్రియమైన దేవా, నీయొక్క దైవిక సన్నిధిచేత మేమింతగా చుట్టబడియుండగా, ప్రజల మధ్యన నీవు సంచరిస్తూ, ప్రతి చోట రోగులను స్వస్థపరచుటను చూస్తున్నాము. నీవు దేవుడవైయున్నావు. ఈ జన సమూహమంతటినీ నీవు స్వస్థపరుస్తావని నేను ప్రార్థిస్తున్నాను. దేవునియొక్క శ్వాస వారి హృదయములలోనికి తాజాగా కుమ్మరించబడును గాక, మరియు సమయము అయిపోవుచున్నదని వారెరుగుదురు గాక. కేవలం ఇంకొద్ది కాలం మాత్రమే మేము ఇక్కడ ఉండనైయున్నాము, పిదప మేము ఎవరినైతే ప్రేమిస్తున్నామో ఆయనతో మేము ఉండబోవుచున్నాము. మరియు ఇప్పుడు ఆయనయొక్క సన్నిధి ప్రతి ఒక్కరికి స్వస్థతను తెచ్చును గాక.

163 మేము సాతనుడిని ఖండిస్తున్నాము, మేము వాని క్రియలన్నిటిని ఖండిస్తున్నాము. యేసుక్రీస్తు నామములో, సాతానా, ప్రజలలోనుండి బయటకు రా.

164 ఇప్పుడు ఆయనను నమ్మి, మరియు మీ స్వస్థతను స్వీకరించువారందరూ, మీ పాదముల మీద లేచి నిలబడండి, ఇట్లు చెప్పండి, "ఇప్పుడు నా స్వస్థతను స్వీకరించుటకు నేను నిలబడుచున్నాను. నేను దానిని నమ్ముచున్నాను." మీ పరిస్థితి ఎటువంటిదైనప్పటికినీ, మీరు నిజంగా దానిని నమ్మినట్లైతే, మీరు లేచి నిలబడండి. ఇప్పుడు మీ చేతులను పైకెత్తి, మరియు ఇట్లు చెప్పండి, "ప్రభువైన యేసూ, నన్ను స్వస్థపరచినందుకు, నీకు కృతజ్ఞతలు." దేవుడు మీకు తోడైయుండునుగాక. ఆమేన్.

65-0118 భేదమైన విత్తనము
వెస్ట్ వార్డ్ హో హోటల్
ఫీనిక్స్, ఆరిజోనా అమెరికా

TELUGU

©2024 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హోం ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org